JANA SAINYAM

# జనసైన్యం

ప్రజల పక్షం జనసైన్యం

తెలుగు దినపత్రిక



కరీంనగర్ జిల్లా. సంపుటి 3. సంచిక 284 03 బుధవారం జూన్ 2026 ఎడిటర్ గుంటపల్లిస్వామి https://epaper.janasainyam.in పేజీలు: 12 రూ.5

# అభివృద్ధిలో ఆదర్శం కరీంనగర్ జిల్లా

## ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**జనసైన్యం సిటి**

అభివృద్ధిలో కరీంనగర్ జిల్లా ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించిన అధికారిక వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధులు మరియు ట్రాన్స్‌జెండర్ల సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, తెలంగాణ ఉద్యమకారులు, స్వాతంత్ర్య సమరయోధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అనంతరం ప్రజలనుద్దేశించి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రసంగిస్తూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు.

### 12 ఏళ్ల తెలంగాణ ప్రస్థానం గర్వకారణం

2014 జూన్ 2న సాకారమైన తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం నేడు అభివృద్ధి, సంక్షేమం, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవానికి ప్రతీకగా దేశంలోనే ప్రత్యేక గుర్తింపు పొందిందని మంత్రి అన్నారు. రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరుల









కుటుంబాలకు, ఉద్యమకారులకు, ప్రతి తెలంగాణ బిడ్డకు కృతజ్ఞతలు తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక పాలన అందిస్తూ తెలంగాణను దేశానికి ఆదర్శ రాష్ట్రంగా తీర్చిదిద్దుతోం దని పేర్కొన్నారు. 'తెలంగాణ రైజింగ్-2047'తో ప్రపంచ ఆర్థిక శక్తిగా రాష్ట్రం

తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం "తెలంగాణ రైజింగ్-2047" దిశానిర్దేశక పత్రాన్ని రూపొందించిందని మంత్రి తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడం, ఉపాధి అవకాశాల ను పెంచడం, సంపద సృష్టించడం, ఆ సంపదను ప్రజల సంక్షేమానికి వినియోగించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

### ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక విజయవంతం

ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధిని ప్రతి ఇంటికి చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక" జిల్లాలో విజయవం తంగా అమలవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 3,506 ప్రభుత్వ కార్యాలయాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. 2,913 పెండింగ్ ఫైళ్లను పరిష్కరించారు. జిల్లా యంత్రాంగం నిర్వహించిన మెగా జాబ్ మేళాలో 78 కంపెనీలు పాల్గొని 292 మందికి ఉద్యోగాలు కల్పించాయన్నారు.

### మహాలక్ష్మి పథకంతో మహిళలకు భారీ లబ్ధి

మహిళల ఆర్థిక సాధికారత కోసం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సుల్లో మహిళలు చేసిన 7.39 కోట్ల ఉచిత ప్రయాణాలకు గాను రూ.334 కోట్ల లబ్ధి చేకూరింద న్నారు. జిల్లాలో 1.58 లక్షల మంది లబ్ధిదారులకు 9.23 లక్షల గ్యాస్ సిలిండర్లను రూ.500కే అందించా మని పేర్కొన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.29.78 కోట్లు వ్యయం చేసిందన్నారు.

### గృహజ్యోతి పథకం ద్వారా 153 కోట్ల లబ్ధి

200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే కుటుంబాలకు గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు అందిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 1,73,627 మంది వినియోగదారులకు రూ.153 కోట్ల లబ్ధి చేకూరింది.

### రైతు భరోసా - రైతు బీమాతో రైతుకు అండగా ప్రభుత్వం

రైతుభరోసా పథకం ద్వారా: 1,93,544 మంది రైతులకు రూ.143.35 కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. రైతు బీమా పథకం ద్వారా:మరణించిన 267 మంది రైతుల కుటుంబాలకు రూ.13.35 కోట్ల పరిహారం అందించామన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద:10,114 మంది లబ్ధిదారులు ఎంపిక.. 7,076 ఇండ్లు నిర్మాణ దశలో 2,081 కుటుంబాలు గృహప్రవేశం చేసుకున్నట్లు మంత్రి వెల్లడించారు.

### ధాన్యం కొనుగోళ్లలో రికార్డు..

యాసంగి సీజన్‌లో:319 కొనుగోలు కేంద్రాల ద్వారా 2,90,885 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో రూ.554 కోట్లు జమ చేశామని మంత్రి పేర్కొన్నారు. అలాగే 23,710 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కొనుగోలు చేసినట్లు తెలిపారు.

### సన్నబియ్యం పంపిణీ - రేషన్ కార్డుల మంజూరులో విశేష పురోగతి..

జిల్లాలో విద్యార్థులకు 279 మెట్రిక్ టన్నుల సన్నబియ్యంతో భోజనం.మధ్యాహ్న భోజన పథకానికి ప్రతి నెల 600 క్వింటాళ్ల సన్నబియ్యం.45,920 కొత్త రేషన్ కార్డులు మంజూరు.. 96,775 మంది కొత్త సభ్యుల చేర్పు 3.20 లక్షల కుటుంబాలకు ప్రతి నెల 6,021 మెట్రిక్ టన్నుల సన్నబియ్యం పంపిణీ జరుగుతోందన్నారు.

### మహిళా సంఘాలకు వందల కోట్ల రుణాలు

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ద్వారా 980 స్వయం సహాయక సంఘాలకు రూ.147 కోట్ల రుణాలు.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 118 సంఘాలకు రూ.17.70 కోట్ల బ్యాంకు లింకేజీఅందించగా, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహిళా సంఘాలకు రూ.3 కోట్ల రుణాలు అందించామ ని తెలిపారు.



### పింఛన్లు -చీరల పంపిణీ - మత్స్యకారులకు ప్రోత్సాహం

1,33,293 మందికి ప్రతి నెల రూ.31.32 కోట్ల చేయూత పింఛన్లు.. 1.41 లక్షల మంది మహిళలకు ఉచిత చీరల పంపిణీ.స్వయం సహాయక సంఘాలకు రూ.10 లక్షల విలువైన మొబైల్ ఫిష్ రిటైల్ యూనిట్లు మంజూరు చేసినట్లు మంత్రి పేర్కొన్నారు.

### విద్యారంగంలో అద్భుత ఫలితాలు

ఈ విద్యా సంవత్సరంలో: 13,137 మంది విద్యార్థులు ఎస్ఎస్‌సీ పరీక్షలు రాయగా 12,949 మంది ఉత్తీర్ణులు8.57 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. అలాగే:58 ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ప్రారంభం సుమారు 1,000 మంది విద్యార్థులకు సమ్మర్ క్యాంపుల ద్వారా శిక్షణ అందించినట్లు చెప్పారు.

### ఎస్సీ, బీసీ విద్యార్థులకు భారీ ప్రోత్సాహం

2,535 మంది ఎస్సీ విద్యార్థులకు హాస్టల్ ప్రవేశాలు 29,240 మంది బీసీ విద్యార్థులకు రూ.74.43 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు అందించినట్లు మంత్రి వెల్లడించారు.

### కళ్యాణలక్ష్మి -షాదీ ముబారక్ ద్వారా వేలాది కుటుంబాలకు సహాయం..

1,836 మందికి కళ్యాణలక్ష్మి,458 మందికి షాదీ ముబారక్ పథకాల కింద ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.

### ఆరోగ్యశ్రీతో 52 వేల మందికి ఉచిత వైద్యం

రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా:38 నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో 52,116 మందికి ఉచిత శస్త్రచికిత్సలు ఇందుకోసం ప్రభుత్వం రూ.139 కోట్లు చెల్లించిందని చెప్పారు.

### అంగన్‌వాడీల ద్వారా తల్లులు, పిల్లలకు పోషకాహారం

జిల్లాలోని 777 అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా 7,579 మంది గర్భిణీలు, బాలింతలకు సంపూర్ణ భోజనం 46,069 మంది చిన్నారులకు బలవర్ధక ఆహారం అందిస్తు న్నామని తెలిపారు.వయోవృద్ధుల కోసం డే కేర్ సెంటర్, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమం కోసం మైత్రి క్లినిక్ విజయవంతంగా పనిచేస్తున్నాయని వెల్లడించారు.

### ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన మంత్రి

జిల్లా అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసు సిబ్బంది, న్యాయాధికారులు, ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలు, తెలంగాణ ఉద్యమకారులు, జర్నలిస్టులు, జిల్లా ప్రజలందరికీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ సీతా రామచంద్ర జిల్లా సమైక్య ప్రతినిధులకు స్వశక్తి మహిళా సంఘాలకు 116 కోట్ల 10 లక్షల రూపాయల విలువైన రుణాలకు సంబంధించిన చెక్కును మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టరు అందించారు. "అమరవీరుల ఆశయ సాధనే ప్రభుత్వ లక్ష్యం. ప్రజల సంక్షేమం, జిల్లా సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంది" అని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి ఎమ్మెల్యేలు కలెక్టర్ పోలీస్ కమిషనర్ పరిశీలించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.వారి ప్రతిభను గుర్తిస్తూ అతిథులు జ్ఞాపకాలను అందించారు. అదేవిధంగా మంత్రి ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ అమరవీరుల కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించారు. అమరవీరుల త్యాగాలను కొనియాడారు. ఉద్యోగ నిర్వహణలో అత్యుత్తమ సేవలు అందించినందుకు పలువురు పోలీస్ అధికారులు వివిధ శాఖల అధికారులు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందించారు. ఇంతకుముందు తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మేడిపల్లి సత్యం, కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం తదితరులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ కమిషనర్ అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేష్ ఆర్టిఏ మెంబర్ పడాల రాహుల్ డిప్యూటీ మేయర్ వై సునీల్ రావు కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న పలువురు అధికారులు ప్రము ఖులు ప్రజా ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో..

జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ క్యాంప్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కలెక్టరేట్లో..

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా కరీంనగర్ కలెక్టరేట్లో అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి అవార్డు గ్రహీత ఉద్యోగ విరమణ!




**జనసైన్యం సిటి**



నిన్నటితో అతని జీవితంలో ఒక సువర్ణ అధ్యాయం ముగిసింది. ఎందరో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన ఒడ్యారం ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్మాస్టర్, గంగాధర మండల ఇంచార్జి ఎంఈఓ, నాకు అత్యంత సన్నిహితుడైన ఏనుగు ప్రభాకర్ రావు ఉద్యోగ విరమణ సందర్భంగా సన్నిహితులు, మిత్రులు ఈ రోజు ఆత్మీయ వీడ్కోలు చెప్పారు.

**ఒదిగి ఉండే వ్యక్తిత్వం:**

ప్రభాకర్ రావు ఎంత ఎదిగినా ఒదిగి ఉండే నిగర్వి. ఎంతటి ఉన్నత స్థానంలో ఉన్నా 'డౌన్ టు ఎర్త్' ఉండే తన మనస్తత్వం అందరినీ ఆకట్టుకుంటుంది. ముఖంపై చెరగని చిరునవ్వు, అందరితో ఇట్టే కలిసిపోయే స్నేహశీలత ఆయన సొంతం. ఎవరికీ హాని చేయని అందరూ బాగుండాలనే తన మనస్తత్వం కారణంగా తనంటే అందరూ ఇష్టపడతారు. తను పనిచేసిన ప్రతి పాఠశాలలోనూ తోటి ఉపాధ్యాయులతో కేవలం సహోద్యోగిలా కాకుండా, ఒక కుటుంబ సభ్యుడిలా మెలుగుతూ వారి గుండెల్లో చెరగని అభిమానాన్ని సంపాదించుకున్నాడు.

**విధి నిర్వహణలో అంకితభావం... అవార్డుల ప్రస్థానం!**

బాధ్యతను కేవలం ఉద్యోగంగా కాకుండా ఒక యజ్ఞంలా భావించి, పనిచేసిన ప్రతి చోటా తనదైన ప్రత్యేక ముద్ర వేశాడు ప్రభాకర్ రావు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజలతో మమేకమై తను పనిచేసిన అన్ని ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను సమూలంగా మార్చాడు. ఆయన నిరంతర కృషిని, అంకితభావాన్ని విద్యాశాఖ అధికారులు గుర్తించడమే కాకుండా, ఆయన ప్రతిభకు పురస్కారాలు దాసోహమన్నాయి. జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, రాష్ట్ర స్థాయి ఉత్తమ టీచర్‌గా... ఎంపికై, చివరకు తన అసాధారణ సేవలకి గుర్తింపుగా 'జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా' దేశంలోనే అత్యున్నత శిఖరానికి చేరుకున్నారు. నాటి భారత రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ చేతుల మీదుగా జాతీయ అవార్డు మరియు ప్రశంసాపత్రాన్ని అందుకోవడం ఆయన జీవితంలోనే కాకుండా, ఆయనను అభిమానించే వేలాది మంది విద్యార్థులు, తోటి ఉపాధ్యాయులు, స్నేహితులు... అందరికీ ఒక గర్వకారణమైన క్షణం. సమాజం నుండి, తోటి వారి నుండి 'శెభాష్' అనే ప్రశంసలను అందుకుంటూ మే 31నాడు ఆయన సగర్వంగా ఉద్యోగ విరమణ చేశారు. ఉద్యోగం నుండి మాత్రమే ఆయన విరమించారు, కానీ సమాజానికి ఆయన చేసే సేవలు నిరంతరం కొనసాగుతూనే ఉంటాయని భావిస్తున్నాను. నా ప్రియమైన సోదరుడు ప్రభాకర్ రావు భావి జీవితాన్ని సంపూర్ణ ఆరోగ్యంతో, ప్రశాంతంగా గడపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాను.మానేటి ప్రతాపరెడ్డి.టీఆర్‌టీఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు.

# రెడ్ క్రాస్ సొసైటీ లో గణంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.



**జనసైన్యం సిటి**

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ సెంటర్ లో రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ పెండ్యాల కేశవ రెడ్డి జెండా ఎగురవేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఊట్కూరి రాధ కృష్ణ రెడ్డి,కమిటీ సభ్యులు సాన వేణు, ఇంజనీర్ కోల అన్నా రెడ్డి, డి. క్రిష్ణ మూర్తి మరియు జి. ఓంకార్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తనాలు,ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు

**జనసైన్యం సిటి**



జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రం లో మంగళవారం విత్తనాలు, ఎరువుల దుకాణాలపై టాస్క్‌ఫోర్స్ తనిఖీలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి రాజ్‌కుమార్ , ఎస్ఐ నవీన్ కుమార్ ఆధ్వర్యంలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం మండలంలోని విత్తనాలు, ఎరువులు మరియు పురుగుమందుల విక్రయ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీలు చేసి దుకాణాల లైసెన్సులు, స్టాక్ రిజిస్టర్లు, కొనుగోలు ,అమ్మకాల రికార్డులు, నిల్వల వివరాలు , బిల్లుల జారీ విధానాన్ని పరిశీలించారు. రైతులకు విక్రయించే ప్రతి ఉత్పత్తికి తప్పనిసరిగా బిల్లులు ఇవ్వాలని, అనుమతి పొందిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ,పురుగుమందులను మాత్రమే విక్రయించాలని డీలర్లకు సూచించారు.అలాగే నకిలీ, నాసిరకం లేదా అనుమతి లేని వ్యవసాయ ఉత్పాదనల విక్రయానికి పాల్పడినట్లయితే సంబంధిత చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదనలను అందుబాటులో ఉంచాలని సూచించారు.ఈ తనిఖీలలో మండల టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు మరియు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర సాధనలో సిపిఐ పాత్ర మరువలేనిది.




**జనసైన్యం సిటి**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో సిపిఐ పాత్ర మరువలేనిదని,ఎన్నో ఉద్యమాలు,పోరాటాలు నిర్వహించి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆశలు,ఆకాంక్షలు నెరవేరలేదని,ఈ పాలక ప్రభుత్వమైనా సామాజిక తెలంగాణ దిశగా, ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే విధంగా పరిపాలన సాగాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల సూచించారు.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం గణేష్ నగర్ లో గల సిపిఐ జిల్లా కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాను పంజాల శ్రీనివాస్ ఎగురవేశారు.

ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవశ్యకతను గుర్తించిన సిపిఐ జాతీయ సమితి తెలంగాణ రాష్ట్రం ఇవ్వాల్సిందేనని ఆనాటి యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు కృషి చేసిందని, ఒకే పార్టీ ఒకే నినాదంతో దేశవ్యాప్తంగా సిపిఐ పార్టీ కట్టుబడి ఉందని,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు పై అనేక ఉద్యమాలు, పోరు బాటలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, శ్రీకృష్ణ కమిటీ కి గాని, ఇతర కమిటీలకు గాని తెలంగాణ ఏర్పాటు ఆవశ్యకతను వివరించిన పార్టీ సిపిఐ అని అన్నారు.

నీళ్లు,నిధులు,నియామకాలు అనే నినాదంతో రాష్ట్ర కోసం జరిగిన పోరాటంలో ఆనాటి టిఆర్ఎస్ పార్టీ ఒక అడుగు ముందుండి రాష్ట్రం కోసం పోరాటం నిర్వహిస్తే అందులో సిపిఐ కూడా ఏమాత్రం తగ్గకుండా పోరాటాల్లో భాగస్వామ్యం అయ్యిందని, మిలియన్ మార్చ్, ధూం ధాశీ, సాగర హారం లాంటి అనేక కీలక కార్యక్రమాల్లో సిపిఐ ప్రత్యక్షంగా పాల్గొన్నదని గుర్తు చేశారు.

2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, ఆవిర్భవించిన అనంతరం జరిగిన ఎన్నికల్లో ప్రజలు టిఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దెనెక్కించారని, ఉద్యమ నాయకుడు కేసీఆర్ రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పనిచేసి ఉద్యమ సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో వైఫల్యం చెందడం మూలంగా గత ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారని, కాంగ్రెస్ ప్రభుత్వమైనా రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, భూమిలేని నిరుపేదలకు భూములు ఇవ్వాలని,అర్హులైన పేదలకు, పెన్షన్లు,ఇండ్లు లేని వారికి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని,ప్రధానంగా ఉద్యమ సమయంలో అనేక కేసుల పాలు జైల పాలైన ఉద్యమకారులను గుర్తించి వారికి ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని శ్రీనివాస్ డిమాండ్ చేశారు.

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీలను అమలు పరచడంలో వివక్షత చూపుతోందని, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తోందని, ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేయడానికి పూనుకుంటుందని, రాష్ట్రాల హక్కులను హరిస్తు వివక్షత చూపడం సరైనది కాదని, ఇదే విధమైన పరిపాలన సాగిస్తే తెలంగాణలో బిజెపికి పుట్టగతులు ఉండవని పంజాల శ్రీనివాస్ హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి,నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బోయిని అశోక్,న్యాలపట్ల రాజు, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, బీర్ల పద్మ,కొట్టె అంజలి,బూడిద సదాశివ,నాయకులు బాకం ఆంజనేయులు,గామినేని సత్యం,చెంచల మురళి,నగునూరి రమేష్,కసిబోజుల సంతోష్ చారి,నర్సింహులు,నిఖిల్ సాయి,సాంబయ్య,అశోక్,రామన్న తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డీసీసీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

**జనసైన్యం సిటి**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ , చొప్పదండి ఎమ్మెల్యే, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం , మానకొండూరు ఎమ్మెల్యే, తెలంగాణ ఎస్సీ విభాగం చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ , సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశం , కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు , కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ , జిల్లా ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్ , అర్బన్ బ్యాంకు చైర్మన్ కర్ర రాజశేఖర్ , మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ తో పాటు పలువురు నేతలు, కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు డా. మేడిపల్లి సత్యం పార్టీ శ్రేణుల సమక్షంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ జెండాకు వందనం చేస్తూ తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.

అనంతరం డా. మేడిపల్లి సత్యం మాట్లాడుతూ.. "2004 తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత శ్రీమతి సోనియా గాంధీ కరీంనగర్ సాక్షిగా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆంధ్ర పెత్తందారులు, కొన్ని రాజకీయ పార్టీలు వ్యతిరేకించినప్పటికీ, తెలంగాణ ప్రజల ఆకాంక్షను గౌరవించి ఇచ్చిన మాట ప్రకారం సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఇచ్చారు. నేడు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రజల పక్షాన ఆమెకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. తెలంగాణ ఉన్నంతవరకు సోనియా గాంధీ పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుంది" అని అన్నారు."గతంలో అనేక పార్టీలు మభ్యపెట్టినా, 2000 సంవత్సరంలో 3 రాష్ట్రాలు ఏర్పాటు చేసిన బీజేపీ తెలంగాణపై వివక్ష చూపింది. కానీ సోనియా గాంధీ గారు మాత్రం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో..ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఆకుల నరసయ్య , ఉప్పుల అంజని ప్రసాద్, పులి ఆంజనేయులు గౌడ్,మడుపు మోహన్, పత్తి మధుకర్ రెడ్డి, శ్రావణ్ నాయక్, ఆకారపు భాస్కర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, గడ్డం విలాస్ రెడ్డి,వెన్నం రజిత రెడ్డి, విక్టర్, గంట శ్రీనివాస్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, వెన్న రాజమల్లయ్య,కామ్ రెడ్డి రామ్ రెడ్డి, చర్ల పద్మ, వంగల విద్యాసాగర్, నాగుల సతీష్,గడప శ్రీనివాస్, శ్రీరాముల రమేష్, మాదాసు శ్రీనివాస్, లింగంపల్లి బాబు, కుంభాల రాజ్ కుమార్, చాంద్, శిల్ప, పొరండ్ల రమేష్, కర్రె పావని, సిరిపురం నాగప్రసాద్, సాయిని తిరుపతి, కంకణాల జగదీశ్వర్ రెడ్డి, పెంట శేఖర్, చింతల కిషన్, మూల జైపాల్, హాజీ, బత్తిని చంద్రయ్య గౌడ్, మాలోతు మహాలక్ష్మి, షబానా, దండు రవీందర్, సుదర్శన్, బత్తిని రాజ్ కుమార్, పంజాల స్వామి గౌడ్, ఫజల్, జొన్నల రమేష్, మురళి న్యూస్, హసీనా, నూనె గోపాల్ రెడ్డి, కోట శంకర్, ఆవారు లత, రూపు రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మామిడి సత్యనారాయణ రెడ్డి, పడి శెట్టి భూమయ్య, మీసా రమాదేవి, బండి శరణ్య,గడ్డం శ్రీరామ్, రాచర్ల పద్మ, పెద్దెల్లి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరు దశాబ్దాల ఆకాంక్ష, వేలాది మంది అమరుల త్యాగఫలం తెలంగాణ రాష్ట్ర అవతరణ.



**జనసైన్యం సిటి**

ఈ చారిత్రక సందర్భంలో అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, బంగారు తెలంగాణ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామి కావాలని ఆకాంక్షిస్తూ, కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ప్రాంగణంలో చైర్మన్,డైరెక్టర్లు,సీఈవో మరియు సిబ్బందితో కలిసి జెండా వందన కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.కన్న సాయి ,డైరెక్టర్ ,కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్.
జై తెలంగాణ!

## ఘనంగా తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు కరీంనగర్ తెలుగుదేశం పార్లమెంట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కరీంనగర్ తెలుగుదేశం పార్లమెంట్ అధ్యక్షులు శ్రీ వంచ శ్రీనివాస్ రెడ్డి గారు తెలంగాణ తల్లి చిత్ర పటానికి పూలమాల వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 2014 జూన్ 2న భారతదేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిందని ఎందరో అమర వీరుల త్యాగ ఫలంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి నేటికీ 12 సంవత్సరం అవుతుందని తెలంగాణ ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ శు భాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నాగుల బాలగౌడ్, సందబోయిన రాజేశం, ఇట్టామల్లేశం, రొద్ద శ్రీనివాస్, రోద్ద శ్రీధర్, వైద భూపతి, ఎర్రవెల్లి రవీందర్, ఎర్రవెల్లి వినిత్, ఎర్రోజు హయాగ్రీవా చారి, వేముల రాజేశం,వాడ్కాపురం లక్ష్మిరాజ్యం, ఎన్నం రమేష్, కళ్యాడపు నరేష్, ఆకుల కాంతయ్య, దేశ్ నరేందర్ దత్తు, తాటికొండ శేఖర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



జనసైన్యం సిటి

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని వేములవాడ మార్కెట్ కమిటీ కార్యాలయంలో మంగళవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు ముఖ్య అతిథిగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎందరో మహానుభావుల బలిదానాలు, పోరాటాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని కొనియాడారు. తెలంగాణ అమరవీరుల త్యాగాలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఖమ్మం గణేష్ వస్త్రాది కృష్ణ, దైత కుమార్, విద్యాసాగర్, కార్యాలయ సిబ్బంది స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్ మధు ఆధ్వర్యంలో పట్టణంలోని అమరవీరుల స్థూపం దగ్గర జెండా ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నాలుగున్నర కోట్ల ప్రజల చిరకాల వాంఛ తెలంగాణ కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైందని సోనియాగాంధీ వల్లనే తెలంగాణ ఇవ్వడం జరిగిందని వారన్నారు.. టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాలు తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసిన పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని తెలంగాణ ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వారికి అండగా ఉండి శ్రీకాంతాచారి తల్లికి కార్పొరేషన్ లో పదవి ఇవ్వడం కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబాన్ని కూడా ప్రభుత్వం ఆదుకోవడం జరిగిందని వారు గుర్తు చేయడం జరిగింది... ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపూ రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, కౌన్సిలర్ లు తోటరాజు, కొండ శేఖర్ అన్నారం శ్రీనివాస్, ఇప్పప్పుల అజయ్, రామతీర్థపు హరీష్, కో ఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్ నాయకులు పులి రాంబాబు గౌడ్, ముప్పిడి శ్రీనివాస్ ముప్పిడి శ్రీధర్, దాడి మల్లేశం, జడల శ్రీనివాస్, కుతాడి రాజేశం, లింగంపల్లి కిరణ్, వరజి మల్లేశం తదితరులు ఉన్నారు..



జనసైన్యం సిటి

## ఏబిసి కిడ్స్ ప్లే స్కూల్లో తెలంగాణ ఆవిర్భవ దినోత్సవ వేడుకలు




జనసైన్యం సిటి

కరీంనగర్ జిల్లా, ఆల్కాపురి కాలనీలోని ABC Kids Play Schoolలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.కరీంనగర్‌లోని ఆల్కాపురి కాలనీలో గల ABC Kids Play Schoolలో వేడుకలు అత్యంత ఘనంగా, దేశభక్తి మరియు తెలంగాణ ఆత్మగౌరవ స్ఫూర్తితో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ గండ్ల మనోజ్ కుమార్ , హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి భావిత , ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు కాలనీవాసులు పాల్గొని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.కార్యక్రమం ప్రారంభంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. తెలంగాణ ఉద్యమ చరిత్రను, రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, రైతులు మరియు వివిధ వర్గాల ప్రజలు చేసిన పోరాటాలను గుర్తుచేసుకున్నారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ మనోజ్ కుమార్ మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్రం అనేది లక్షలాది మంది ప్రజల కలల సాకారం. ఎన్నో ఏళ్ల పోరాటం, ఉద్యమాలు, త్యాగాలు, అమరవీరుల బలిదానాల ఫలితంగానే 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. అమరవీరుల ఆశయాలను సాకారం చేయడం ప్రతి తెలంగాణ పౌరుడి బాధ్యత. విద్యార్థులు తెలంగాణ చరిత్రను తెలుసుకొని రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలి” అని అన్నారు.హెడ్‌మిస్ట్రెస్ శ్రీమతి భావిత మాట్లాడుతూ, “తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం కేవలం ఒక రాజకీయ సంఘటన మాత్రమే కాదు, అది ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, భాష, కళలను కాపాడుతూ రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. చిన్నారుల్లో దేశభక్తి, సామాజిక బాధ్యత మరియు తెలంగాణ పట్ల గౌరవ భావన పెంపొందించాల్సిన అవసరం ఉంది” అని పేర్కొన్నారు.అనంతరం ఉపాధ్యాయులు తెలంగాణ రాష్ట్ర చరిత్ర, ఉద్యమ నేపథ్యం, తెలంగాణ ప్రత్యేకతలు, సంస్కృతి, సాహిత్యం, జానపద కళలు మరియు రాష్ట్ర అభివృద్ధి గురించి వివరించారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, యువత పోషించిన పాత్రను గుర్తుచేస్తూ అమరవీరుల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.
కార్యక్రమంలో పాల్గొన్న కాలనీవాసులు కూడా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరుల సేవలను కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతూ దేశంలో ఆదర్శ రాష్ట్రంగా నిలవాలని ఆకాంక్షించారు. విద్య, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు, సమాచార సాంకేతిక రంగాలలో తెలంగాణ సాధిస్తున్న పురోగతిని ప్రశంసిస్తూ భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.
ఈ వేడుకలు దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవం, సామాజిక చైతన్యాన్ని ప్రతిబింబించేలా అత్యంత విజయవంతంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమం ముగింపులో తెలంగాణ అమరవీరులకు మరోసారి ఘన నివాళులు అర్పించి, తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా, అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలని అందరూ ఆకాంక్షించారు.

## పదవి విరమణ పొందిన రెవెన్యూ డివిజన్ అధికారి కె. మహేశ్వర్ సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం.



**జనసైన్యం సిటి**

గత 30 సంవత్సరాలుగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెవెన్యూ శాఖలో కీలక బాధ్యత స్వీకరించి అందరి మన్నలను పొందినారు పదవి విరమణ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ , జిల్లా కార్యదర్శి వాయిల రాజకుమార్ లు కలసి సన్మానం చేయడం జరిగింది.కరీంనగర్ లో మొదట లెక్చరర్ గా తరువాత ఎమ్మార్వో గా పని చేసే సమయంలో చాలామంది పేదవాళ్లకు ఇళ్ల పట్టాలు ఇందిరమ్మ ఇళ్లకు స్థలాలు కేటాయింపు రేషన్ కార్డులు ప్రభుత్వ భూములను కాపాడడంలో కీలక పాత్ర వహించినారు ఉద్యోగరీత్యా ఏ ఒక్కరు కూడా ఇబ్బంది చేయలేదు. పేదవాళ్లందరికి కూడా సహాయం చేసే మహోన్నత వ్యక్తి , కొత్తపల్లి రైల్వే జంక్షన్ కు సంబంధించి భూ సేకరణ చేసేదానిలో కీలకపాత్ర వహించి కోల్పోయిన వారికి నష్టపరిహారం ఇచ్చే విషయంలో ముందుండి త్వరగా వారికి నష్టపరిహారం ఇప్పించారు ఇలా చాలామందికి అనేక రకాలుగా సేవలు చేయడం లో తనదైన శైలిలో ప్రతిభను చాటుకున్న మహోన్నత వ్యక్తి మా గురువర్యులు అని వారు తెలిపారు.

## అమరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూర్తిదాయకం



జనసైన్యం సిటి

ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మంగళవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడూతూ ప్రత్యేక తెలంగాణ సాధన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలు భావి తరాలకు స్ఫూరిదాయకమని పేర్కొన్నారు. అమరుల త్యాగాలు మరువలేనివన్నారు. తెలంగాణ ఏర్పాటుతో ప్రజల ఆకాంక్షలు నెరవేరే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, ఆ కృషి ఫలితంగానే పలు రంగాల్లో అభివృద్ధి సాధ్యమైందని డాక్టర్ కవ్వంపల్లి పేర్కొన్నారు. రాష్ట్ర పురోగతిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పొన్నాల సంపత్, ఉప సర్పంచ్ కేతిరెడ్డి ఎల్లారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, కంది అశోక్ రెడ్డి, తమ్మనవేణి రమేశ్ , మామిడి అనిల్ కుమార్, చింతిరెడ్డి లక్ష్మారెడ్డి, బుధారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి,పోతుగంటి శ్రీనివాస్, అయితం మహేశ్, వద్లూరి స్వామి, చంటి తదితరులు పాల్గొన్నారు.

THE PRIDE OF TELANGANA & MAHARASHTRA

THE PREMIER FOR IIT COACHING

# ALPHORES IIT ACADEMY

ఒకప్పుడు IIT ల్లో తెలుగు విద్యార్థుల ఉనికి గర్వకారణం...
నేడు అన్ని IITల నుండి దేశ నిర్మాణంలో అల్ఫోర్స్ విద్యార్థులు
తెలంగాణకు గర్వకారణం

The Academician of Genaration
Dr. V. NARENDER REDDY
Chairman

AIR 75
IIT- JEE (MAIN) -991 RANK
K. PRAGNAN DEEPAK

AIR 400
TG EAPCET- 74 RANK (ENGG.)
IIT- JEE (MAIN) - 116 RANK with 99.94 Percentile
CH. LAKSHMI HASINI

AIR 497
TG EAPCET- 96 RANK (ENGG.)
IIT- JEE (MAIN) -239 RANK
N. RATHANA PRAKASH

V. SHREYASH REDDY
176 Marks
IIT-JEE(ADVANCED)
The Highest in ALPHORES.

785 B. LIKITH SAI
800 M. VASHISTA
954 B. SPANDANA
1294 K. DHANUSH
1400 M. JOHAN
1488 P. AKSHAYA REDDY
1618 CH. ABHIRAM RAO
1678 A. SATYA VARDHAN
2133 P. DHARANI
2168 T. VENKATA NIHITH
2216 H. AKSHARA
2292 B. KRISHNA
2301 B. DHAWAL JEFFRE
2448 G. HARSHITH REDDY
2692 V. SHREYASH REDDY
2806 G. CHAITRA REDDY
3006 S. PREETHI
3881 K. ABISHY RAI
4006 G. RAMCHARAN
4034 R. SRIAAHAN
4226 G. ASHISH REDDY
4435 T. NAGA SHAYAN
4473 G. MYTHRI
5008 A. NAGA SINDHU
5379 D. DIVYA CHARAN
5946 I. AKSHARA
6057 K. AISHWARYA
6136 V. SAI HARSHITH
6182 J. SADVIKA
6193 B. BHARDWAJ
6251 A. RISHIPHANEENDRA
6330 C. RUTHWIK
6814 A. SAI SHASHREEKH
6863 V. SUHANI
7673 A. MANVITH KRISHNA
7902 E. UDAY KIRAN
7959 U. SAI ABHINAY CHOWDHARI
8144 M. SAI CHARAN
8184 A.SATHWIKA
8328 G. LASYA REDDY
8515 B. ROHITH
8725 G. AKSHARA
8776 ABUL QAIR AYAAN
8879 V. VEDASHREE REDDY
9086 MALI DUDARAM
9304 K. AKSHAYA
10496 T. SHIVAMSH

Qualified for UGEE INTERVIEW for IIIT-Hyderabad
V. SHREYASH REDDY
G. ASHISH REDDY
G. CHAITRA REDDY

Maintains consistent victories with the Best Ranks in JEE (Main) B.Arch. Results-2026
174 S. SRIHITHA
189
227
287
319

BITSAT 2026 BEST SCORERS

| | | | | | |
|---|---|---|---|---|---|
| V. SHREYASH REDDY | 327 | P. AKSHAYA REDDY | 243 | C. VISHWAKSEN | 215 |
| B. LIKITH SAI | 282 | G. CHAITRA REDDY | 235 | D. THANUSRI | 213 |
| G. ASHISH REDDY | 259 | G. JASRITHA SAI | 224 | | |
| T. VENKATA NIHITH | 247 | S AADHYA | 217 | | |

LONG TERM IIT -JEE 2027 ADMISSIONS ARE OPEN & CLASSES BEGIN FROM 19th June, 2026

Congratulations ! Excellent Scorers || Thanks to the PARENTS & TEAM ALPHORES

KARIMNAGAR 91335 88857 | JAGTIAL 92470 66444 | WARANGAL 9160427444 | HANAMKONDA 91333 12830
MANCHERIAL 91602 64443 | NIRMAL 91602 94446 | ARMOOR 91604 63444 | NIZAMABAD 91604 15444
HYDERABAD: SUCHITRA ALWAL 91608 61444 | GHATKESAR 91601 28444
KARMANGHAT 92468 34441 | NEW NALLAKUNTA 91608 67444

# కరీంనగర్ జిల్లా ప్రజలకు శుభవార్త






బ్యాడ్మింటన్ . టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు రంగంలో ఆసక్తిగలవారికి గంటకు 300 రూపాయల చొప్పున కోర్టును, బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు ఆటకు ఇవ్వబడును. ముందస్తు బుకింగ్ చేసుకున్న వారికి ఇవ్వబడును

బుకింగ్ చేసుకోవాల్సిన

ఫోన్ నెంబర్

9246966660






### ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి

రాత్రి 10 గంటల వరకు

మన కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో క్రీడాకారుల కోసం ప్రత్యేకంగా బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .క్యారం బోర్డు. చెస్. వంటి క్రీడలను ఇప్పుడు మన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో శిక్షణ ఇవ్వబడును. నిపుణులైన కోచులచే బ్యాడ్మింటన్. టేబుల్ టెన్నిస్ .చెస్ .క్యారం బోర్డు వంటి క్రీడలలో శిక్షణ ఇవ్వబడును.కరీంనగర్ జిల్లా లోని విద్యార్థినీ విద్యార్థులను మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు నిపుణులైన కోచునులచే శిక్షణ ఇవ్వబడును.

ఆట వేళలు

ఉదయం 5 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు


ఇండోర్ స్టేడియం క్రీడాకారుల కోసం తెరిచి ఉంచబడును. కావున ఆసక్తిగల క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు శిక్షణ కోసం మరియు ఆట ఆడుకునే అందుకోసం సంప్రదించవలసిన ఫోన్ నెంబర్.9246966660








జనచిత్రం






సుమన్ కు జన్మదిన శుభాకాంక్షలు



పల్లవికి జన్మదిన శుభాకాంక్షలు

# సామాన్యుడి పుష్పక విమానం సైకిల్

డాక్టర్: బుర్ర మధుసూదన్ రెడ్డి

## (03 జూన్ "ప్రపంచ సైకిల్ దినోత్సవం" సందర్భంగా)



బాల్యంలో సైకిల్‌ను అబ్బురంగా చూసి, మురిసి, నడిపించే ప్రయత్నాలు చేసి, అనుబంధాన్ని పెంచుకొని, కాళు అందక కాంచి తొక్కి, గాయాలు చేసుకొన్న దేహ గుర్తులు ఎన్నో ఎన్నెన్నో. సామాన్యుడి పుష్పక విమానం, పేదోడి రవాణా ద్విచక్ర వాహనం, సగటు మనిషి ఆత్మీయ నేస్తంగా సైకిల్ లేదా బైసికిల్ మన ఇంటి తొలి యంత్ర వాహనంగా నిలిచింది. అందరికీ అందుబాటు ధరల్లో లభించే ఘన చరిత్ర సైకిల్‌ది. చూడడానికి సరళంగా కనిపిస్తూ, యజమాని ఆరోగ్యాన్ని కాపాడుతూ, పర్యావరణ పరిరక్షణకు గొడుగులు పడుతూ, శిలాజ ఇంధనాన్ని ఆదా చేస్తూ, సంతోషాల విందులు వడ్డిస్తూ, ప్రకృతి అందాలను పరిచయం చేస్తూ, పరిశుద్ధ గాలిని అందిస్తూ, హరిత అభివృద్ధికి దోహదపడుతూ, సాహస క్రీడలకు ఉపకరిస్తూ, మన కుటుంబాలతో అమూల్య బంధాలను పెనవేసుకున్నది మనం అమితంగా ప్రేమించే సైకిల్. మానవాళికి పలు రకాల అమూల్య సేవలను అందిస్తున్న సైకిల్ ప్రాధాన్యాన్ని గుర్తించిన ఐరాస 2018లో తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రతి ఏట 03 జూన్ రోజున "ప్రపంచ సైకిల్ దినోత్సవం" లేదా "వరల్డ్ బైసికిల్ డే" పాటించడం ఆనవాయితీగా మారింది.

### సుస్థిరాభివృద్ధి దిశగా సైక్లింగ్:

శిలాజ ఇంధనాలను వినియోగించే మోటారు సైకిల్ లేదా బైక్, కారు, బస్సు లాంటి వాహనాల వినియోగం పెరగడంతో పర్యావరణంలో కార్బన్ ఉద్గారాల పెరిగి భూతాపం లాంటి పలు విపత్తులకు దారి తీస్తున్న వేళ, మనకు ఆరోగ్య ప్రదాయిగానే కాకుండా పర్యావరణ హితం కోసం ఉపయోగపడుతున్న సైకిల్ వాడకాన్ని ప్రోత్సహించడం, ఇతర శిలాజ ఇంధన వాహనాల వినియోగాన్ని తగ్గించడం, సుస్థిరాభివృద్ధికి ఉపయోగపడడం, రేపటి తరానికి సైకిల్ ఉపయోగాలను వివరించడం లాంటి లక్ష్యాలను ప్రపంచ సైకిల్ దినోత్సవం వేదికలు దోహదపడుతున్నాయి. 2026 ప్రపంచ సైకిల్ దినం ఇతివృత్తంగా "సైక్లింగ్‌తో హరిత భవిష్యత్తు (సైక్లింగ్ ఫర్ గ్రీనర్ ఫ్యూచర్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది.

### సైకిల్ ఘన చరిత్ర:

1817లో 'కార్ల్ వాన్ డ్రైస్' అను వ్యక్తి సైకిల్‌ను కనుగొని, దానికి 'దండీ హార్స్' లేదా"లవుఫ్‌మెషిన్" లేదా "స్విఫ్ట్‌వాకర్" అని నామకరణం చేశాడు. 1880ల్లో బ్రిటీష్ పాలకుల సరదా వాహనంగా భారత్‌లోకి ప్రవేశించిన సైకిల్, అనతి కాలంలోనే ప్రజాదరణ పొందడం, 1900ల్లో మధ్య తరగతి/అధిక ఆదాయ వర్గాల మన్ననలు పొందింది. 1923లో ముంబాయ్‌లోని యువకులు సాహసోపేతంగా 70,000 కిమీ సైకిల్ యాత్రను 5 ఏండ్ల పాటు నిర్వహించి ప్రపంచ పర్యాటన చేయడంతో ప్రజల దృష్టి సైకిల్‌పై పడింది. 1930ల్లో భారత ప్రభుత్వం సైక్లింగ్‌ను క్రీడగా భారత సైక్లింగ్ ఫెడరేషన్ వేదిక గుర్తించింది. 1950ల్లో భారత్‌లో అట్లాస్ సైకిల్స్ తయారీపరిశ్రమ నెలకొల్పారు. నేడు అన్ని వర్గాల, వయస్సుల వారితో సైకిల్ ఒక విడదీయరాని సంబంధాన్ని ఏర్పరచుకుంది.

డిజిటల్ యువతలోనే కాదు, తల్లిదండ్రుల్లో కూడా సైకిల్ పట్ల కొంత నిరాదరణ నెలకొని ఉంది. మోటారు వాహనాల వరదలో సైకిల్ కొట్టుకుపోతున్నది, సైకిత్ చైయిన్ తెగిపోతున్నది. సైకిల్‌పై తల్లిదండ్రులకే ప్రేమ సన్నగిల్లుతున్న వేళ నేటి పిల్లలు, యువత కూడా సైక్లింగ్ పట్ల ఆసక్తి చూపడం లేదు. మన ఆరోగ్యం కోసం, పర్యావరణ పరిరక్షణ కోసం ఉపకరిస్తున్న సైకిల్‌కు పూర్వ వైభవం తేవడానికి నేటి పెద్దలు పూనుకోవాలి. రేపటి ఆరోగ్యకర సమాజ స్థాపనకు విత్తులు నాటాలి.

# అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకలు



**జనసైన్యం సిటి**

స్థానిక కోతిరాంపూర్ లోని అచీవర్స్ ఆక్టివ్ పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను పాఠశాల ప్రిన్సిపాల్ జి.పల్లవి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించగా, పాఠశాల డైరెక్టర్ C H. వెంకటేశ్వర్లు జెండాను ఆవిష్కరించారు .అనంతరం పాఠశాల డైరెక్టర్ . జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తెలంగాణ ఔన్నత్యాన్ని మరియు విశిష్టతను తెలియజేశారు. తర్వాత పాఠశాల ప్రిన్సిపాల్ జి. పల్లవి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ పల్లవి , పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలి.

**జనసైన్యం సిటి**



హనుమకొండ : పాలక ప్రభుత్వాలు తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు నెరవేర్చాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ లు అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, సిపిఐ జెండాను జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్ లు ఎగురవేశారు. అనంతరం తోట బిక్షపతి, మద్దెల ఎల్లేష్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పన్నెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తెలంగాణ కోసం పోరాడిన పార్టీలను, సంఘాలను ఉద్యమకారులను గుర్తించాలన్నారు. తెలంగాణ కోసం పోరాడిన ఉద్యమ కారులకు న్యాయం చేయాలని, ఉద్యమ కాలంలో తెలంగాణ కోసం అమరులైన ఉద్యమ కారుల కుటుంబాలను ఆదుకోవాలని అన్నారు. గత పదేళ్లలో అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమ కారుల సంక్షేమాన్ని పట్టించుకోలేదని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారుల కోసం కమిటీ వేయడం సంతోషకరమని, కమిటీలతో కాలయాపన చేయకుండా ఉద్యమ కారులకు సరైన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు మోతె లింగారెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, ఎదునూరి వెంకటరాజం, మునిగాల బిక్షపతి, బత్తిని సదానందం, బాషబోయిన సంతోష్, నాయకులు మాలోత్ శంకర్ నాయక్, కొట్టే వెంకటేష్, గుంటి రాజేందర్, పొనుగోటి రాముగోపాల్ చారి, పూజారి అమృతయ్య, కట్కూరి కృష్ణ, పూజారి నరేందర్, మాలోత్ మంగ తదితర అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కి జిల్లా కలెక్టర్‌కి శుభాకాంక్షలు తెలిపిన టీఎన్జీవో నాయకులు




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన “ఎట్ హోమ్” కార్యక్రమంలో గౌరవ తెలంగాణ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.అదేవిధంగా గౌరవ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా గారిని కూడా కలిసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల అమలులో జిల్లా యంత్రాంగం చేస్తున్న కృషిని ఈ సందర్భంగా అభినందించారు.తెలంగాణ రాష్ట్రం మరింత ప్రగతి పథంలో ముందుకు సాగాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తూ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘ్యం లక్ష్మణరావు గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్ జిల్లా కోశాధికారి ముప్పిడి కిరణ్ కుమార్ పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



## త్యాగాలతో సాధించిన తెలంగాణను అభివృద్ధితో ప్రపంచానికి ఆదర్శంగా నిలబెట్టడం మనందరి కర్తవ్యం.




తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా రేణికుంట గ్రామపంచాయతీలో జాతీయ జెండా ఆవిష్కరించిన సర్పంచ్ ఎలుక అంజనేయులు .ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మన తెలంగాణ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన మహత్తరమైన రోజు. అనేక మంది విద్యార్థులు, యువకులు, మేధావులు, ప్రజల ఆకాంక్షలు, త్యాగాలు మరియు ఉద్యమాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందాని జూన్ 2 అనేది కేవలం ఒక తేదీ కాదు... ఇది ఆత్మగౌరవానికి ప్రతీక, స్వపరిపాలనకు నాంది, ప్రజల సంకల్పానికి విజయామని తెలంగాణ కోసం పోరాడి అమరులైన వీరులకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పించటం జరిగింది..కార్యక్రమం సర్పంచ్ ఎలుక అంజనేయులు మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి మాజీ సర్పంచ్ కోరేపు లింగారెడ్డి ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి, వార్డు సభ్యులు బోయిని శంకరయ్య బావండ్ల ప్రవీణ్, పోతుగంటి అనిల్ కనపర్తి చంద్రశేఖర్, కుంభం అశోక్ బోయిని సతీష్,మాజీ ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్ మాజీ కోఫ్షన్ సభ్యులు బీరం మహేశ్వరీ,పాలకేంద్రం చైర్మన్ తమన్నవేణి శ్రీనివాస్,గ్రామ పెద్దలు కోరేపు అంజిరెడ్డి గోనెల భూమయ్య గొల్లపెల్లి మల్లేశం, బావండ్ల రాజయ్య బోయిని వీరయ్య గోలి సంపత్ రెడ్డి, ల్యాగల అనిల్ గోనెల రాజు పోతుగంటి సంపత్ చెవుల తిరుపతి అంజయ్య కోడి అజయ్ ఎలుక రవి,వేములవాడ చంద్రమౌళి, సి ఏ శ్రీధర్, శ్రీలత, ఎలుగు వేణు, జెల్ల సాయికృష్ణా పాఠశాల ఉపాధ్యాని ఉపాధ్యాయులు మహిళలు యువకులు గ్రామపంచాయితీ సెక్రటరీ శ్రీధర్ సిబంది తదితరులు పాల్గొన్నారు...

## మల్కాపూర్, లక్ష్మీపూర్ ముస్లిం కమిటీని ఏకగ్రీవ ఎన్నిక



**జనసైన్యం సిటి**

16వ డివిజన్ మల్కాపూర్ లక్ష్మీపూర్ లోని ముస్లిం సోదరులు సమావేశమై మల్కాపూర్ లక్ష్మీపూర్ ముస్లిం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది .మల్కాపూర్ లక్ష్మీపూర్ మజీద్ ఇంతేజామియా కమిటీ పాలకవర్గనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది
అధ్యక్షుడు: షేక్ అసిఫ్ , ఉప అధ్యక్షుడు: హాజీ ఖాన్ , ప్రధాన కార్యదర్శి: ఎండి కాసిం, జాయింట్ సెక్రెటరీ:అక్బర్ ఖాన్
కోశాధికారి: ఎండి హఫీజ్ ( చోటు భాయ్ ), ఎగ్జిక్యూట్ మెంబర్స్ 1: సాబీర్ యార్ ఖాన్, ఎగ్జిక్యూట్ మెంబర్స్ 2: షేక్ ఇర్ఫాన్
సభ్యులు: అందరూ మజీద్ కమిటీ సభ్యులు.

# నాడు దర్జాగా ఉన్న దర్జీ నేడు దీనంగా ఉన్నాడు

**డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి**

## (03 జూన్ “జాతీయ దర్జీల దినోత్సవం” సందర్భంగా)



మన శరీర కొలతలకు అనుగుణంగా మనకు నచ్చిన దర్జీ లేదా టైలర్ వద్ద అత్యుత్తమ డ్రెస్ కుట్టించుకొని ధరిస్తే ఆ అందం, ఆనందమే వేరు. రెడీమేడ్ దుస్తుల విప్లవం కొనసాగుతున్న వేళ నేటికీ దర్జీ దగ్గర కుట్టించుకొని ధరించే వారు అధికంగానే కనిపిస్తున్నారు. టైలర్ అనే పదం ‘కత్తిరించడం’ అని అర్థం చేసుకోవాలి. ఫ్యాషన్ ప్రపంచంలో వివిధ రకాల రెడీమేడ్ డ్రెస్సులు చక్కర్లు కొడుతున్నాయి. వదులు డ్రెస్‌లు, స్కిన్ టైట్ దుస్తులు, బొక్కలున్న చొక్కాలు/జీన్స్, అసంబద్ధ కొలతల డ్రెస్సులు నేటి ఫ్యాషన్ ప్రపంచంలో చక్కర్లు కొడుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా మనం అత్యంత ఆకర్షణీయంగా కనిపించడంలో దర్జీల పాత్ర నేటికీ కీలకంగానే మారింది. ప్రతిభావంతుడైన దర్జీ మన డ్రెస్‌ను లేదా జాకెట్‌ను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దగలడు. దర్జీ కుట్టుపనిని నిర్లక్ష్యం చేస్తూ, యంత్రాల కుట్టుతో తయారైన రెడీమేడ్ దుస్తుల వెంట పడడం చూస్తున్నాం. దర్జీల నిశ్శబ్ద కళను గుర్తించి, ఆ కుట్ల వెనుక దాగిన వారి నైపుణ్యానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపడానికి ప్రతి ఏటా జూన్ మాసంలోకి తొలి బుధవారం, అనగా 03 జూన్ 2026 రోజున “జాతీయ దర్జీల దినోత్సవం (నేషనల్ టైలర్స్ డే)” పాటించడం ఆనవాయితీగా మారింది.

### దర్జీల కుట్టు కళ మహా అద్భుతం :

స్థానిక దర్జీకి ధన్యవాదాలు తెలుపడంతో పాటు మరో కొత్త డ్రెస్‌ను కుట్టించుకునే సందర్భంగా ఈ దినోత్సవం ఉపకరిస్తున్నది. అద్భుతమైన కుట్టుపని నిపుణుల పట్ల ప్రశంసలు కురిపించడం, ఆలింగనం చేసుకొని థాంక్స్ చెప్పడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. రెడీమేడ్ దుస్తులు వరదలు పారుతున్నాయి. టైలర్‌కు పని కరువు అవుతున్నది. తమను సరిపోయే కొలతలతో డ్రెస్సులు కుట్టించుకోవడానికి బదులు తమ కొలతలకు సరిపోని ఏదో ఒక రెడీమేడ్ డ్రెస్సును వేసుకోవడం ఫ్యాషన్ అయిపోయింది. ఒకప్పుడు పట్టణాలే కాదు పల్లెల్లో సహితం దర్జీ లేదా మేరోళ్లకు భలే గిరాకీ ఉండేది. మన బట్టలను కుట్టడానికి చాలా రోజుల సమయం తీసుకునే వారు. ఎంత ధర వెచ్చించి రెడీమేడ్ డ్రెస్ తీసుకున్నా మన శరీరానికి అతికే విధంగా అవి ఉండవు. వాటిని కూడా మన దర్జీ సవరణలు చేసి ఇస్తున్నాడు. నేటికీ మనలో చాలా మంది పూర్తి షూట్ కుట్టించుకోవడానికి రెడీమేడ్‌కు బదులు టైలర్ వద్దనే కుట్టించుకుంటున్నారు. నేటికీ మహిళలు తమ జాకెట్లు లేదా డ్రెస్సులను దర్జీల వద్దనే కుట్టించుకోవడంతో మహిళా దర్జీల ప్రాధాన్యం పెరుగుతున్నది. పురుష టైలర్స్‌తో పాటు మహిళా దర్జీలు కూడా తమ నైపుణ్యాలను ప్రదర్శిస్తూ తమ కాళ్ల మీద తాము నిలబడే విధంగా వృత్తిని కొనసాగిస్తున్నారు. కుటుంబ పోషణలో మహిళా దర్జీలు కూడా ముందంజలో ఉండడం హర్షదాయకం.

### దర్జీల బతుకులు దయనీయంగా మారుతున్నాయా !

వస్త్రాలు, సూదుల పనిలో నిష్ణాతులైన టైలర్స్ వద్దకు వెళ్లి కృతజ్ఞతలు తెలుపుదాం. మనకు నచ్చిన దర్జీలకు బహుమతులు, ఆత్మీయ ఆలింగనాలు, కార్డులను అందజేద్దాం. మన అందం ఇనుమడింపజేయుటకు టైలర్ అందిస్తున్న కృషి అమూల్యం. నేటి టైలర్స్ పనిలేకుండా పస్తులు ఉండే రోజులు నడుస్తున్నాయి. మనం నేడే ఒక కొత్త డ్రెస్‌ను దర్జీ వద్ద కుట్టించుకుందాం. వారి కుటుంబ సభ్యుల ముఖాల్లో చిరునవ్వులకు కారణం అవుదాం. రెడీమేడ్ వస్త్రాల వెల్లువలో దర్జీల బతుకులు వెలవెలా పోతున్నాయి. మారిన ఫ్యాషన్ ప్రపంచంలో దర్జాలేనిరెడీమేడ్ రంగం విస్తరిస్తూ, టైలరింగ్ రంగానికి గిరాకీ తగ్గిపోతున్నది. నేటికీ క్రమక్రమంగా దర్జీల పరిస్థితులు దయనీయంగా మారుతున్నాయి. ఏండ్ల తరబడి కుట్టటంతో తమ జీవితాలను పెనవేసుకున్నారు. అద్దె గదుల్లో నెట్టుకొస్తున్నారు. వారి జీవితాల చుట్టు అభద్రత కంచెలు వేస్తున్నారు. ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. కంటి చూపు దెబ్బ తింటోంది. భవిష్యత్తు అంధకారంగా మారుతోంది. దర్జీల బతుకు వెతలు, రెడీమేడ్ బట్టలతో కుదేలవుతున్న టైలరింగ్ దుకాణాలు కడు దీనంగా కనిపిస్తున్నాయి. ఒకప్పుడు పద్రశాలీలు మాత్రమే దర్జీలుగా పని చేసే వారు. నేడు అన్ని వర్గాల వారు టైలరింగ్ రంగంలో ప్రావీణ్యం సంపాదించుకుంటున్నారు. టైలరింగ్ కుటుంబాల పిల్లలు చదువులకు దూరం అవుతున్నారు. గంటల తరబడి కూర్చొని కుట్లు కుట్టడంతో కంటి చూపుతో పాటు వెన్ను నొప్పులు, స్థూలకాయ సమస్యలు, మోకాళ్ల నొప్పులు, ఆర్థిక సమస్యలు వేధించడం జరుగుతోంది. నేటి డిజిటల్ యువత ఆలోచనలకు, అవసరాలకు అనుగుణంగా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ, కొత్త డిజైన్లకు అంకురార్పన చేస్తూ, టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ దర్జీలు తమ మనుగడను కొనసాగించాలి.

జర్మనీకి చెందిన విలియమ్స్ హౌవే 1846, 28 ఫిబ్రవరి రోజున కుట్టు మిషన్ కనుగొనడం జరిగింది. అందువల్ల ప్రతి ఏటా 28 ఫిబ్రవరి రోజున విశ్వమానవాళి “ప్రపంచ టైలర్స్ దినోత్సవం” జరుపుకోవడం కొనసాగుతున్నదని గమనించాలి. రెడీమేడ్ వరదలో అస్థిపంజరంలా ఉన్న టైలర్ కొట్టుకుపోతున్నాడు. నేడు టైలర్ల జీవితాలు కష్టాల ఊబిలో కొట్టుమిట్టాడుతున్నాయి. టైలర్లకు మరే పని చేయడం రాదు. వారు చేసే పనికి గిరాకీ లేదు. వారి పరిస్థితులను గుర్తించి ప్రతి ఒక్కరు దర్జీల వద్ద కొన్ని దుస్తులనైనా కుట్టించుకోవడానికి నిర్ణయం తీసుకోవాలి.

## పారమిత విద్యాసంస్థలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**జనసైన్యం సిటి**

స్థానిక నగరంలోని పారమిత విద్యాసంస్థలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా అన్ని పారమిత పాఠశాలలో పతాక ఆవిష్కరణ చేసారు. ఉపాధ్యాయులు తెలంగాణ గొప్పతనాన్ని చాటే పాటలను పాడి తెలంగాణ చరిత్ర మరియు గొప్పతనాన్ని తెలియజేసే సందేశాలను ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డా॥ ఇ.ప్రసాదరావు తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, వినోద్ రావు, రాకేష్, రశ్మిత, ప్రాచి, వియు.యం, ప్రసాద్, హన్మంత రావు, ప్రధానోపాధ్యాయులు గోపిక్రిష్ణ, బాలాజి, ప్రశాంత్, శ్రీకర్,శర్మిష్ఠ, కవిత ప్రసాద్, సమన్వయకర్తలు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తెలంగాణ వ్యవహారాల్లో ఆంధ్ర పాలకుల జోక్యాన్ని సహించబోమని




**జనసైన్యం సిటి**

జెఎన్టీయూహెచ్ యూనివర్సిటీ హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.తెలంగాణ అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా జె.ఎన్టీ.యూ.హెచ్ ఐకస రాష్ట్ర చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉద్యకారుడు ఎరవెల్లి జగన్ మాట్లాడుతూ వేలాది అమరుల త్యాగఫలం, లక్షలాది ఉద్యమకారుల పోరాటం, కోట్లాది ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. అయితే నేటికీ ఆంధ్ర పాలక వర్గాలకు తెలంగాణ వనరులపై కన్ను ఉందని, తెలంగాణపై ఆధిపత్యం కోసం ప్రయత్నాలు కొనసాగుతున్నాయని అన్నారు. ప్రొఫెసర్ నాగేశ్వర్ గారి విషయంలో భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ, ఆ సాకుతో తెలంగాణ వ్యవహారాల్లో జోక్యం చేసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కూడా ఆంధ్ర పాలక వర్గాలకు మద్దతుగా నిలుస్తూ తెలంగాణ వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడానికి ప్రయత్నిస్తోందని విమర్శించారు. ఆంధ్ర పాలక వర్గాల సహకారంతో తెలంగాణపై పెత్తనం చెలాయించాలని బీజేపీ చూస్తోందని అన్నారు. పదేపదే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును కించపరిచే విధంగా కేంద్రంలోని బీజేపీ నాయకులు వ్యాఖ్యలు చేయడం తెలంగాణ ప్రజల ఆకాంక్షలను అవమానించడమేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం వెలుగులో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అవమానించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.తెలంగాణపై బీజేపీ మరియు ఆంధ్ర పాలక వర్గాలు చేస్తున్న ఇటువంటి కుట్రలను తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవహారాల్లో ఆంధ్ర పాలకుల అనవసర జోక్యాన్ని సహించబోమని హెచ్చరించారు.అదేవిదంగా ఉద్యమకారులకు భరోసా కల్పించేలా అవకాశాలు కల్పిస్తూ, విద్యార్థి ఉద్యకారులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కీలకం చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వంని కోరడం జరిగింది.తెలంగాణ ఉద్యమ ఆశయాల సాధన, సమగ్ర తెలంగాణ నిర్మాణం కోసం విద్యార్థులు, యువకులు ప్రజలందరూ కలిసి ముందుకు సాగాలని పిలుపునిస్తూ రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రాఖీ ప్రెసిడెంట్ రాహుల్ నాయక్, జీటీఖు౦ యూనివర్సిటీ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం ప్రెసిడెంట్ సురేష్ నాయక్, ఓబీసీఎఫ్ ప్రెసిడెంట్ సందీప్, సాగర్ నాయక్, ఐూఖీ ప్రెసిడెంట్ వివేక్ పటేల్, సాయి రాజ్, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ మేయర్ క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ మరియు మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమాన్ని, అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ వేడుకల్లో డివిజన్ ప్రజలు, బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు,క్యాంప్ కార్యాలయ సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లొమా సాధించిన కరాటే విద్యార్థులు



**జనసైన్యం సిటి**

జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్ గారి ఆధ్వర్యంలో కరాటే అసోసియేషన్ ప్రధాన కార్యాలయం హైదరాబాద్ లో నిర్వహించిన జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ పరీక్షలో జగిత్యాల జిల్లా నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారు. అందులో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మెరిట్ అవార్డు బంగారు పథకాలు రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ చేతుల మీదుగా ఇబ్రహీంపట్నం మండలకేంద్రనికి చెందిన కరాటే విద్యార్తులు హరిప్రిత్, హృషికేష్ లకు శిక్షకులు ప్రవీణ్ కుమార్ మాస్టర్ సమక్షంలో జాతీయ స్థాయి బ్లాక్ బెల్ట్ డిప్లొమా ప్రశంసా పత్రాన్ని మెరిట్ విభాగంలో బంగారు పథకాలు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కరాటే శిక్షకులు రాపోలు సుదర్శన్ మాస్టర్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యార్థులు శారీరిక, మానసిక, వ్యక్తిత్వ వికాసానికి విద్యార్థుల ఎదుగుదలకు ఇలాంటి కరాటే ఆత్మరక్షణ విద్యలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో జపాన్ కరాటే అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర ప్రధాన శిక్షకులు రాపోలు సుదర్శన్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు ప్రవీణ్ కుమార్, కరాటే మాస్టర్లు మల్యాల రాజు, పవన్ కల్యాణ్, నవీన్, విశ్వ తేజ, కరాటే విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడ్డు సామాన్యుడి అద్భుతమైన పోషకాహారం.

**డాక్టర్ : మధుసూదన్ రెడ్డి బుర్ర**

**(జూన్ 03న "జాతీయ గుడ్డు దినోత్సవం" సందర్భంగా)**




పోషకాలు అధికంగా ఉండే చవకైన, సులభంగా అందుబాటులో ఉండే సామాన్యుడి ఆరోగ్యకరమైన ఆహారం గుడ్డు అని మనకు తెలుసు. భోజనంలో పోషక విలువను పెంచడానికి గుడ్లను కూరగాయలతో సులభంగా కలిపి వండుకుంటున్నాం. బేకరీల్లో తయారు చేసిన ఆహార పదార్థాల్లో గుడ్లు ఒక ముఖ్యమైన పోషక పదార్థం. గుడ్లు మన రోజువారీ ఆహారంలో ఒక భాగం. అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రి భోజనంలో గుడ్లను ఆస్వాదిస్తున్నాం. గుడ్ల యొక్క పోషక విలువ, బహుముఖ ప్రజ్ఞ, వంటల్లో రుచి, అధిక ప్రోటీన్ కంటెంట్‌ను గుర్తించి, సామాన్య ప్రజలకు తెలియజేయడానికి, ప్రతి సంవత్సరం జూన్ 3న "జాతీయ గుడ్డు దినోత్సవాన్ని (నేషనల్ ఎగ్ డే)"పాటిస్తున్నాం. గుడ్లు అనేక వంటకాలలో ప్రధాన పదార్థం మాత్రమే కాదు, కొత్త వంటల ప్రారంభాలకు కూడా చిహ్నంగా ఉన్నది.

**గుడ్లలో దాగిన పోషక విలువ :**

గుడ్లు అనేక అమూల్యమైన పోషకాలతో నిండి ఉంటాయి, ఇవి చాలా తక్కువ కేలరీలతో పాటు అధిక-నాణ్యత కలిగిన ప్రోటీన్లతో పాటు అవసరమైన విటమిన్లను అందిస్తాయి. ఒక పెద్ద గుడ్డులో సుమారుగా 70 - 78 కేలరీలు, 6 గ్రాముల ప్రోటీన్, 5 గ్రాముల కొవ్వు (1.6 గ్రాముల సంతృప్త, 3.4 గ్రాముల అసంతృప్త) ఉంటాయి. అందువల్ల ఇది సమతుల్య ఆహారంలో ఒక అద్భుతమైన భాగంగా ఉంటుంది. గుడ్లలో సహజంగా విటమిన్లు దీ12, దీ6, దీ5, దీ2, ఐ, కోలిన్, ఫోలేట్, ల్యూటిన్, జీక్సాంథిన్ వంటి అనేక రకాల అవసరమైన ఆరోగ్యకర సూక్ష్మపోషకాలు సమృద్ధిగా ఉంటాయి. గుడ్డులోని పచ్చసొనలో కొవ్వు, కొలెస్ట్రాల్, కొవ్వులో కరిగే విటమిన్లు (ూ, ఐ, జు, ఖ), అందులో దాదాపు సగం ప్రోటీన్ ఉంటుంది. గుడ్డులోని తెల్లసొనలో కేవలం ప్రోటీన్ మాత్రమే ఉంటుంది. గుడ్డులోని సూక్ష్మపోషకాలలో సెలీనియం, ఫాస్ఫరస్, ఐరన్, జింక్, కాల్షియం, సోడియం, పొటాషియం, మెగ్నీషియం కూడా ఉంటాయి. గుడ్డులోని చాలా పోషకాలు కేవలం పచ్చసొనలో మాత్రమే లభిస్తాయి. అయితే తెల్లసొనలో ప్రధానంగా ప్రోటీన్ ఉంటుంది. గుడ్లలో తొమ్మిది అవసరమైన అమైనో ఆమ్లాలు కూడా ఉన్నాయి. గుడ్ల ఆరోగ్య ప్రయోజనాలలో కంటి చూపుకు సహాయపడటం, రక్తంలో కొలెస్ట్రాల్‌ను పెంచకపోవడం, కణ త్వచాలను నిర్మించడం, అధిక స్థాయిలో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లను అందించడం, ప్రోటీన్‌కు అద్భుతమైన మూలం కావడం, పక్షవాతం ప్రమాదాన్ని తగ్గించడం వంటి ప్రయోజనాలు ఉన్నాయి.

రుచికరమైన గుడ్డు వంటకాలను తయారు చేయడం, అంతర్జాతీయ గుడ్డు వంటకాలను అన్వేషించడం, స్థానిక వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించడం, గుడ్డుకు సంబంధించిన సమావేశాలను నిర్వహించడం, గుడ్డుకు సంబంధించిన జ్ఞానాన్ని పంచుకోవడం ద్వారా జాతీయ గుడ్డు దినోత్సవాన్ని జరుపుకుంటారు. ప్రోటీన్, విటమిన్లు మరియు ఖనిజాలకు గొప్ప మూలం ఎగ్స్. ఇవి అత్యంత ధనవంతుల నుండి నిరుపేదలు వరకు చాలా మందికి సరసమైన ధరలకు అందుబాటులో ఉండే ఆహార ఎంపిక. గుడ్డు వంటకాలలోని అంతులేని అవకాశాలను అన్వేషించండి. గుడ్డులోని ప్రోటీన్, పోషకాల నుండి అత్యధిక ప్రయోజనం పొందడానికి, గుడ్డును పచ్చసొన, తెల్లసొనతో సహా తిందాం. గుడ్లను అమృతాహారంగా తీసుకుందాం. ఆరోగ్యకరమైన జీవనానికి పునాదిగా గుడ్లను ఆహారంలో భాగం చేసుకుందాం.

## కరీంనగర్ నగరపాలక సంస్థ లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.

**జనసైన్యం సిటి**



కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. కార్యాలయ ప్రాంగణంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, పలువురు పాలకవర్గ సభ్యులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు ముక్తకంఠంతో జాతీయ గీతంతో పాటు, తెలంగాణ అధికారిక గీతాన్ని ఆలాపిస్తూ త్రివర్ణ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... ఎందరో అమరవీరుల త్యాగాలు, సుధీర్ఘ పోరాటాల ఫలితంగా తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని అన్నారు. అదే ఉద్యమ స్పూర్తితో స్వరాష్ట్రంలో ప్రభుత్వాల పరిపాలన ప్రజలకు మరింత చేరువైందని అన్నారు. నాటి నుండి తెలంగాణ రాష్ట్ర ప్రజల సంక్షేమై అభివృద్దే ధ్యేయంగా ప్రభుత్వాలు పాలన కొనసాగిస్తూ... వస్తున్నాయని తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలు... అభివృద్ధి కార్యక్రమాలతో తెలంగాణ రాష్ట్రం ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెల్లేందుకు పాలకవర్గం అధికారులు సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అవతరణ దినోత్సవ వారోత్సవాలను విజయవంతం చేస్తామని తెలిపారు.

ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు మాట్లాడుతూ... ఎంతో మంది అమరుల త్యాగాలు, పోరాటాల వల్లే తెలంగాణ స్వరాష్ట్రం సాధ్యమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో జరిగిన ఉద్యమ నేపథ్యాన్ని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాకే కరీంనగర్ నగరపాలక సంస్థ అభివృద్ధి చెందిందని అన్నారు. ఆనాడు నీళ్ళు, నిధులు, నియామకాల కోసం ప్రత్యేక తెలంగాణ కావాలనుకున్నామని... ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రం లో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కరీంనగర్ నగరపాలక సంస్థ లో మా నూతన పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. కరీంనగర్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా మా పాలకవర్గం పని చేస్తుందని తెలిపారు. ఈ వేడుకలో కార్పోరేటర్లు బండ రమణ రెడ్డి, చొప్పరి జయశ్రీ, కో ఆప్షన్ సభ్యులు కన్న కృష్ణ, బల్బీర్ సింగ్, డిప్యూటీ కమీషనర్ వేణు, ఖాదర్ మొహియుద్దీన్, ఎస్ ఈ రాజ్ కుమార్, ఈఈ సంజయ్ కుమార్, ఏసిపి వేణు, శ్రీధర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మనిషి మరిన్ని త్యాగాలకు సిద్ధపడాలి..



వడ్డేపల్లి మల్లేశం

**సామాజిక సేవ జీవితంలో భాగం చేసుకుంటే తోటి మనిషిని సాటి మనిషిగా చూడగలిగే సంస్కారం అలవడుతుంది. ఈ చొరవతో వ్యవస్థను ఎంతో మార్చి విశ్వ కుటుంబ బావనకు జీవం పోయచ్చు.**

అనవసర విషయాలలో జోక్యం చేసుకొని కాలయాపన చేయడం, అత్యవసర విషయాలను పట్టించుకోకపోవడం, వివాదాస్పద విషయాలను మరింత విచ్ఛిన్నం చేయడం, సందేహాస్పదమైన విషయాలను రెచ్చగొట్టడం, అనివార్యంగా సహకరించవలసిన చోట మౌనంగా ఉండడం ఇవాళ మనిషి లక్షణంగా మారిపోయింది. సహజ న్యాయ సూత్రాలకు భిన్నంగా మనిషి సహజ ప్రవర్తనకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే అది సమాజ విచ్ఛిన్నానికే కారణమవుతుంది. అనాదిగా ప్రాపంచిక లౌకిక విషయాలపైన తరతరాలుగా వస్తున్న మన తాతలు తండ్రులు ము త్తా తలు వాళ్లకు తెలిసిన జ్ఞానాన్ని, విలువలను, రహస్యాలను, సంబంధాలు సౌశీల్యము సౌహార్ధ్రత, నీతి నిజాయితీ మానవీయ కోణంలో మనకు అందించే ప్రయత్నం కథలు మాటలు పురాణాల రూపంలో అందిస్తూ చేరవే స్తూనే ఉన్నారు. వాటిని అందుకునే విషయంలో మనం పోటీ పడాల్సింది పోయి మనలను పక్కదారి పట్టించే విషయాల వైపు పరిగెత్తి, అవసరమైన వాటిని తృణీకరించి, అగమ్య గోచరానికి గురవుతున్నాము. ఇక్కడే మనిషి బలహీనత స్పష్టమవుతున్నది. “ రోగ లక్షణాలను, కారణాలను, మౌలిక అంశాలను, కార్యకారణ సంబంధాన్ని గుర్తించగలిగినప్పుడు మాత్రమే పరిష్కరించడం సులభశీ కదా! అలాగే వ్యవస్థలో మన నాగరికత, సంస్కారం, సంస్కృతికి జరుగుతున్నటువంటి పెడదెబ్బలను అర్థం చేసుకున్నప్పుడు నమ్మిన సిద్ధాంతం కోసం మన ముందున్న సమాజ నిర్మాణాన్ని సక్రమంగా నిర్మించుకోవడానికి మన వంతు సామాజిక బాధ్యతగా తెలుసుకోవాలి మిగతా జనానికి తెలియ చెప్పాలి. అది ఇవ్వాళ అత్యవసరమైన విషయం గా మారిపోయింది ఎందుకంటే నడవాల్సింది ఒక దారిలో అయితే తప్పటడుగులేస్తున్న వాళ్లు చాలామంది ఉన్నారు. సమాజ నిర్మాణానికి ఈ వికృత చేష్ట ఎంతో అవరోధం. ముఖ్యంగా భారతదేశంలో యువత ఎక్కువని సంతోషపడుతున్నప్పటికీ వక్రమార్గానికి అలవాటు చేస్తున్నటువంటి అనేక అపసృతులు టీవీ, సెల్ ఫోన్ఇతర మాధ్యమాలలో స్పష్టంగా కనబడుతూనే ఉన్నాయి. ఇక విలువల పక్షాన ఎలా నిలబడతారు? అందుకే అర్ధ నగ్న దృశ్యాలు, అసాంఘిక లక్షణాలు, రెచ్చగొట్టే దో రనులు, కవ్వింపు చర్యలు, శారీరక అంగాంగ ప్రదర్శనలతో యువతను చెడగొడుతుంటే దీనికి నాయకత్వం వహిస్తున్న వాళ్లు కూడా బుద్ధి జీవులు మేధావులు కావడం ఆలోచించ తగిన విషయం. సినిమా నిర్మాతలు దర్శకులు టీవీ ప్రసారాల బాధ్యులు కూడా వీటిని నివారించే ప్రయత్నం చేయకపోగా యువతను వక్రమార్గం పట్టించే క్రమంలో పనిచేయడం చాలా బాధాకరం .” సమాజం ఈ రకంగా నిర్మించబడి ఉన్న సందర్భంలో తోటి మనిషిని గౌరవించే ప్రసక్తి లేదు, ఆపదలు ప్రమాదాలు జరిగితే ఆలోచించే అవకాశం లేదు. దాడులకు పాల్పడితే మధ్యలో పోయి ఆపింది లేదు, అత్యాచారాలు హత్యలు దోపిడీలు, దహన కాండలకు ఇక అంతే లేదు. సమాజంలోని ఒక వర్గం ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నప్పుడు రక్షించడానికి కూడా పోయే వాళ్ళు తక్కువే. వాళ్ల రక్షణ కూడా చూసుకుంటారు అందులో అభ్యంతరం లేదు కానీ ఇలాగే చూస్తూ ఊరుకుంటామా? దీనికి పరిష్కారాలను వెతుకాలా లేదా ఆలోచించాల్సినటువంటి అవసరం మెండుగా ఉన్నది. దారి గుండా వెళ్తుంటే అనేక ప్రమాదాలు, ప్రమాదాలలో కొనఊపిరితో ఉన్నటువంటి జీవచ్ఛవాలు అయినా మనకేమి సంబంధం లేనట్టు వెళ్ళిపోయే వాళ్ళు ఒక్క క్షణం ఆగితే ప్రాణం నిలిచేదో ఏమో! మనలో అయ్యో పాపం అనే మానవత్వం ఎందుకు మేల్కొనడం లేదు? తోటి మనిషి పట్ల కరుణ జాలి ఎందుకు పెంపొందించుకోవడం లేదు? రేపు నీ వంతు కూడా కావచ్చు కదా జరుగుతున్న అన్ని అనర్థాలు అకృత్యాలు అత్యాచారాలు, హత్యలు దోపిడీలకు మనం ప్రత్యక్ష సాక్షులుగా మిగిలిపోతున్నాము. అవి మనకే జరిగితే అని ఆలోచించుకుంటే తప్పకుండా పరిష్కారం దొరుకుతుంది ఒక నూతన శక్తి ఆవిర్భవిస్తుంది”.

**మరిన్ని త్యాగాలకు సిద్ధపడాలి:-**

ప్రస్తుతం మనం అర కొరగానే సామాజిక బాధ్యత నిర్వహిస్తున్నాం. బాధ్యతాయుతంగా వ్యవహరించడం లేదు కనుకనే అన్నింటిని నిర్లక్ష్యం చేస్తున్నాము దానివల్ల జరిగే అనర్థాలు వ్యవస్థకు జరిగిపోతూనే ఉన్నాయి .కొంచెం శ్రద్ధ తీసుకుంటే ఎంతో మేలు జరిగేది అనే మాట వింటూ ఉంటాం.




అలాంటి చోట మన మనసు ఎందుకు మౌనంగా ఉంది?ముఖం ఎందుకు చాటు వేసినాము ఆలోచించుకోవాలి. అంటే ప్రస్తుతం చేస్తున్న త్యాగం అనేది నామ మాత్రమే! మరిన్ని త్యాగాలకు సిద్ధపడాలి అనేది మనం నేర్చుకోవాల్సిన గుణపాఠం. అనేక చోట్ల మనం స్పందించవలసి ఉంటుంది, కార్మికులు సఫాయి వర్కర్ల వేతనాలు నా మ మాత్రంగా ఉంటే అయ్యో పాపం అనలేమా? నిస్సిగ్గుగా దూషిస్తూ అకృత్యాలకు పాల్పడితే గుంపుగా వెళ్లి ఆపలేమా? ప్రభుత్వ నిరంకుశ ఏకపక్ష ధోరనులను మన ఓటు ద్వారా ప్రతిఘటించలేమా? మన నిరసనలను తెలియజేయడం ద్వారా ప్రభుత్వం నుండి మనం సాధించుకోవాల్సినవి కార్యరూపం దాల్చే అవకాశం లేదా? ఓటు వేస్తున్న మనం ప్రభుత్వ ఏర్పాటు, పాలనలో భాగం కాకపోతే ఎలా? అని ఆలోచిస్తే మన బాధ్యత మరింత నిర్వహించవలసివున్నదని అర్థంఔతుంది. ఎన్నికైన పాలకులు కేవలం మనకు కాపలాదారులు మాత్రమే! ప్రజా సంపదకు కావలి కుక్కలం అని గతంలో పాలకులు నినదించిన సందర్భాలు మనకు తెలుసు. మరి అలాంటప్పుడు ప్రజా సంపద పెట్టుబడిదారీ వర్గాల సొమ్ము అయితే ఎలా ఊరుకుందాం? ఇవన్నీ కూడా ఉమ్మడిగా చేయాల్సిన పనులు ఆలోచించండి ఒక్కసారి

**ఇదంతా ఎప్పుడు సాధ్యమవుతుంది**

కోరుకున్న రీతిగా పరిపాలన సాగాలన్న, అవినీతి అక్రమాలు లేకుండా కొనసాగాలన్న, పీడన వంచన లేని సుపరిపాలన కావాలన్నా, మనం మరింత సామాజిక బాధ్యతగా వ్యవహరిస్తేనే....

“విజ్ఞానవంతులుగా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉన్నప్పుడు మాత్రమే మనం వ్యవస్థకు ఏమైనా మేలు చేయగలం. కానీ పాలకులు ఈ రెండింటిని మనకు అందకుండా చూసే ప్రయత్నం చేస్తారని స్వయంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు చేసిన సూచన, హెచ్చరిక పాలకుల యొక్క నిజస్వరూపాన్ని బయటపెడుతున్నది. అందుకే ఉచిత విద్యా ఉచిత వైద్యానికి ఏ ప్రభుత్వాలు భారతదేశంలో గత 80ఏళ్లలో ఏనాడు పూనుకోలేదు సుమా! అట్లనే ఊరుకుందామా? సామాజిక చింతనతో మరింత సామాజిక బాధ్యతతో మన వృత్తిని ప్రవృత్తులను కొనసాగిస్తూనే పాలన, పర్యవేక్షణ, ప్రజా పనులు, ప్రభుత్వ సేవలు, ఎలా ప్రజలకు అందుతున్నాయో ఒక కంట కనిపెట్టడం కూడా మన బాధ్యత అని గుర్తించిన నాడు ఏ శక్తి ప్రజల ముందు నిలబడలేదు. కావలి కుక్కను కూడా కట్టిపడేస్తే తోక ముడుచుకు పోవాల్సిందే. ఇటీవల కుక్కలదాడిని సుప్రీం కోర్ట్ ఖండించిన విషయం తెలుసు. పాలకుల ముందు ప్రజలు బానిసలు కాదు ప్రభువులని రుజువు చేయాల్సిన అవసరం చాలా ఉంది. విద్యావంతులతో కూడిన సామాజిక బాధ్యతతో వ్యవహరించే మానవ హక్కులను గుర్తించగలిగినటువంటి ఉత్తమ సమాజం ఏర్పాటు చేయవలసిన పాలకులు అది విస్మరిస్తే మనకు మనమే అలాంటి సమాజాన్ని నిర్మాణం చేసుకొని పాలకులను మనకు అనుకూలంగా మార్చుకోవడం మన విజ్ఞతకు కొలమానం కావాలి. “ అసమానతలు అంతరాలు లేని సమసమాజ వ్యవస్థ సాకారం కావాలన్నా దోపిడీపీడన వంచన లేని నూతన సమాజం ఆవిష్కరించబడాలన్న పనిచేసే వాళ్లు ప్రజలే ప్రభువులని గుర్తించబడాలన్న, ప్రజాశక్తి గొప్పతనాన్ని రుజువు చేయాల్సి ఉంటుంది. అది నిబద్ధతగా నిజాయితీగా మానవ విలువల పునాదిగా ఉత్పత్తితో ముడిపడిన శక్తిగా పనిచేసినప్పుడు మాత్రమే సాధ్యం.. కావలసింది నిబద్ధత, తోటి మనిషిని సాటి మనిషిగా చూసే సంస్కారం, ప్రతి సమస్యకు స్పందించే హృదయం, మానవ విలువల పట్ల తపన ఆరాటం, డిగ్రీలను పెంచే విద్యా కాకుండా విలువలను పెంచే విద్య కోసం పోరాటం, విద్య వైద్యం ప్రభుత్వమే సామాజిక బాధ్యతగా నిర్వహించే నూతన వ్యవస్థను సాధించుకోవడానికి కొనసాగించే ఉద్యమం ప్రజల కళ్ళ ముందు కనిపించాలి. అప్పుడే పాలకులు ప్రజలకు అనుకూలంగా పనిచేస్తారు పనిచేయకపోతే అంబేద్కర్ మనకు ఒక ముగింపు ఏనాడో చెప్పాడు. ప్రజలకు అనుకూలమైన పాలన వ్యవస్థ తెచ్చుకుంటారని. “



# ప్రజాస్వామ్య తెలంగాణే బీజేపీ లక్ష్యం!



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడి నేటికి 12 సంవత్సరాలు పూర్తవుతున్నాయని , జూన్ 2 అనేది కేవలం ఒక క్యాలెండర్ తేదీ కాదని , అది నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష, వందలాది మంది అమరవీరుల త్యాగాల ఫలమని, 1969 తొలిదశ ఉద్యమం నుండి మలిదశ ఉద్యమం వరకు ప్రాణాలర్పించిన ప్రతి ఒక్క అమరవీరునికి, ఉద్యమకారులకు ఈ సందర్భంగా కరీంనగర్ భారతీయ జనతా పార్టీ ఘన నివాళులు అర్పిస్తుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. బిజెపి జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున కరీంనగర్లోని పార్లమెంట్ కార్యాలయం వద్ద తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో బీజేపీ పాత్ర చారిత్రకమైందని, కాంగ్రెస్ పార్టీ దశాబ్దాల కాలం పాటు తెలంగాణ డిమాండ్‌ను తొక్కిపెట్టినా, "ఒక ఓటు - రెండు రాష్ట్రాలు" అనే నినాదంతో కాకినాడ తీర్మానం ద్వారా తెలంగాణకు మొదటగా స్పష్టమైన మద్దతు ప్రకటించిన జాతీయ పార్టీ బీజేపీ అని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆనాడు పార్లమెంట్‌లో ప్రతిపక్ష హోదాలో ఉన్న బీజేపీ.., అప్పటి బీజేపీ ప్రతిపక్ష నేత సుష్మ స్వరాజ్ ద్వారా యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణ బిల్లుకు పూర్తి మద్దతు ప్రకటించకపోతే నేడు తెలంగాణ రాష్ట్రం సాకారమయ్యేది కాదన్నారు. ప్రధానంగా తెలంగాణ ఏర్పాటుకు బీజేపీ నైతిక, రాజకీయ మద్దతు ఒక వెన్నెముకగా నిలిచిందన్నారు.'నీళ్లు, నిధులు, నియామకాలు'.. ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు.తెలంగాణ ఉద్యమ నినాదాలైన 'నీళ్లు, నిధులు, నియామకాలు' అనే ఆకాంక్షలు గడిచిన పదేళ్ల ప్రాంతీయ పార్టీల పాలనలో పూర్తిగా పక్కదారి పట్టాయని ఆయన విమర్శించారు.. ప్రాజెక్టుల పేరిట వేలకోట్ల రూపాయలు దోచుకొని,మిగులు బడ్జెట్‌తో ఉన్న ధనిక తెలంగాణను అప్పుల కూపంలోకి నెట్టేశారన్నారు.

ఒక కుటుంబం లేదా ఒక వర్గం కోసమే తెలంగాణ రాలేదు. తెలంగాణలోని ప్రతి పేదవాడి ముఖంలో నవ్వు చూడటమే అమరవీరుల అసలైన ఆకాంక్ష.మోదీ నాయకత్వంలోనే 'వికసిత్ తెలంగాణ' వైపు అడుగులు వేస్తుందన్నారు. కేంద్రంలోని గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి పెద్దపీట వేస్తోందన్నారు.జాతీయ రహదారుల విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణం.రామగుండం ఎరువుల కర్మాగారం పునరుద్ధరణ, ఎయిమ్స్ బిబీనగర్ ఏర్పాటు.వందే భారత్ రైళ్లు, రైల్వే స్టేషన్ల ఆధునీకరణ.గిరిజన విశ్వవిద్యాలయం, టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటు.

రాజకీయాలకు అతీతంగా తెలంగాణ ప్రగతి కోసం కేంద్ర ప్రభుత్వం లక్షల కోట్ల నిధులను కేటాయిస్తోందన్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, ముఖ్యంగా 'తెలంగాణ విమోచన దినోత్సవాన్ని' (సెప్టెంబర్ 17) అధికారికంగా నిర్వహించేలా చేయడంలో బీజేపీ పోరాటం మరవలేనిదన్నారు. నిజాం రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన వీరుల వారసత్వాన్ని బీజేపీ ఎల్లప్పుడూ గౌరవిస్తుందన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేళ, అవినీతి రహిత, పారదర్శకమైన, నిజమైన ప్రజాస్వామ్య తెలంగాణను నిర్మించుకోవడమే మన ముందున్న కర్తవ్యం. అమరవీరుల ఆశయాలను నిజం చేస్తూ, తెలంగాణను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు బీజేపీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు.డిప్యూటి మేయర్ బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వై.సునీల్ రావు ,రాష్ట నాయకులు బాస సత్యనారాయణ గుగ్గిళ్ళ రమేష్, ఈనకొండ నాగేశ్వర్ రెడ్డి , బీజేపీ జిల్లా ప్రధనకార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, కార్పొరేటర్స్ బోయినపల్లి ప్రవీణ్ రావు, వసాల రమేష్, బండ రమణ రెడ్డి ,బండారి వేణు, చొప్పరీ జయశ్రీ , నాంపల్లి రేణుకా శ్రీనివాస్ ,పొన్నం లక్ష్మి మొండయ్య ,బుపతి రవీందర్ సీనియర్ నాయకులు గుజ్జ శ్రీనివాస్, కనుమళ్ళ గణపతి, పుప్పాల రఘు, వెస్ట్ జోన్ అధ్యక్షులు జాడి బాల్ రెడ్డి, దండు కొమురయ్య ,అడిచేర్ల రాజు, పెర్క శ్రవణ్ ,వుగులే సుధాకర్, ఆకుల రాజేందర్, కొప్పుల హరిప్రసాద్, విమల్, వినీత్ ,మామిడి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ నిర్వహించడం జరిగింది...ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాతంగి అశోక్,విశిష్ట అతిథిలుగా జోన్ ఇన్చార్జిలు కల్లెపల్లి రాజేందర్,పల్లె ప్రశాంత్ గౌడ్ పాల్గొన్నారు...ఈ సందర్భంగా మాతంగి అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర ఏర్పాటులో బీఎస్పీ చారిత్రక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు పార్లమెంట్ లో చర్చకు వచ్చినప్పుడు బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షురాలు బహెన్ కుమారి మాయావతి ఆదేశాల మేరకు, బీఎస్పీ కి చెందిన 39 మంది పార్లమెంట్ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు పూర్తి మద్దతు ప్రకటించి, బిల్లుకు అనుకూలంగా ఓటు వేశారు. ఉత్తరప్రదేశ్ లో దళితులు, బహుజనుల రాజకీయ సాధికారత కోసం బహెన్ జీ కృషి చేశారు చిన్న రాష్ట్రాలతోనే బహుజనలకు రాజ్య స్థాపనే బీఎస్పీ లక్ష్యం అని అన్నారు..జిల్లా అధ్యక్షులు నల్లాల శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం జరగనుంది. తెలంగాణ సాధన కోసం అసువులు బాసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది అన్నారు డా. బాబాసాహెబ్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిచడం జరిగింది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా కార్యదర్శి ఏగోళ్ల వెంకన్న గౌడ్,జిల్లా కార్యవర్గ సభ్యులు అడ్వకేట్ కప్పల రవి కుమార్,కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు ఉల్లెందుల మహేష్,చొప్పదండి అసెంబ్లీ అధ్యక్షులు కంపెల్లి రాజు,కార్యదర్శి కుమ్మరి సంపత్,మానకొండూర్ నాయకులు కుమ్మరి సంపత్,కనకం రఘు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున హైదరాబాద్‌లో సభ నిర్వహించడం సరికాదు




**జనసైన్యం సిటి**

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు శ్రీ జి.వి. రామకృష్ణారావు అధ్యక్షతన ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకంతో పాటు బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరులు, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థులు, యువత, ఉద్యోగులు, మేధావులు, పార్టీ నాయకులు, కార్యకర్తల త్యాగాలను స్మరించుకున్నారు.

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి శ్రీ కె. చంద్రశేఖర్ రావు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను గుర్తు చేసుకుంటూ తెలంగాణ సాధనలో ఆయన పాత్ర చారిత్రాత్మకమని పేర్కొన్నారు. అనంతరం మాట్లాడిన జిల్లా అధ్యక్షులు శ్రీ జి.వి. రామకృష్ణారావు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున హైదరాబాద్‌లో జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సభ నిర్వహించాలనే నిర్ణయం వెనుక రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును వ్యతిరేకించిన ఆంధ్ర ప్రాంత రాజకీయ నాయకులు ఇప్పుడు తెలంగాణలో రాజకీయంగా పాగా వేయాలని ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు.

కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం ఉన్న సమయంలో రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఎవరూ వ్యవహరించే సాహసం చేయలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్ర రాజకీయ శక్తులకు తెలంగాణలో అవకాశాలు కల్పిస్తోందని విమర్శించారు. తెలంగాణ ప్రజల మనోభావాలను గౌరవించకుండా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున సభలు నిర్వహించడం తెలంగాణ సమాజాన్ని అవమానించడమేనని అన్నారు. తెలంగాణ ఏర్పాటును వ్యతిరేకించిన నాయకులు తెలంగాణ ప్రజలకు నీతులు చెప్పే హక్కు లేదని, పవన్ కళ్యాణ్ చౌకబారు రాజకీయాలు మానుకుని తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవించాలని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ఆత్మగౌరవాన్ని, తెలంగాణ ప్రజల హక్కులను కాపాడగలిగే శక్తి బీఆర్ఎస్ మరియు కేసీఆర్ మాత్రమేనని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాలకు విఘాతం కలిగించే ఎలాంటి రాజకీయ శక్తులనైనా బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ప్రజాస్వామ్యబద్ధంగా ఎదుర్కొంటుందని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అప్రమత్తంగా ఉంటూ తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణ కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# సెయింట్ జార్జ్ మరియు పారడైజ్ విద్యాసంస్థల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసైన్యం సిటి**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కరీంనగర్‌లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE) లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం పారడైజ్ మరియు సెయింట్ జార్జ్ విద్యాసంస్థల చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక మంది అమరవీరులు తమ ప్రాణాలను అర్పించారని, వారి త్యాగాలను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న తెలంగాణను మరింత ప్రగతి పథంలో నడిపించే బాధ్యత యువతపై మరియు మనందరి పై ఉందని, రాష్ట్ర అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్స్, ఇన్‌చార్జ్‌లు, అధ్యాపక బృందం పాల్గొని తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# అత్యధిక విద్యా ప్రమాణాలతో బోధన

**జనసైన్యం సిటి**



ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో అత్యధిక విద్యా ప్రమాణాలతో పిల్లలకు విద్యా బోధన చేస్తున్నామని, తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలోనే చదివించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఈర్ల సమ్మయ్య కోరారు. మంగళవారం ఆయన ఊషన్నపల్లి ప్రభుత్వ ఆంగ్ల మాధ్యమ ప్రాథమిక పాఠశాలలో తెలంగాణ అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో సుశిక్షితులైన, విశేష బోధనానుభవం కలిగిన అధ్యాపకుల చేత ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన ఉచిత బోధనను అందిస్తున్నారన్నారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆంగ్లమాధ్యమ పాఠశాలలో స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక లక్షా ఏడు వేలతో స్మార్ట్ టీవి, రూ.7 లక్షలతో సోలార్ విద్యుత్తు ని ఏర్పాటు చేశామన్నారు. ఈ విద్యా సంవత్సరంలో స్మార్ట్ టీవీతో పిల్లలకు డిజిటల్ తరగతులను నిర్వహిస్తామన్నారు. పాఠశాల పిల్లల సౌకర్యం కోసం దాతల ద్వారా రూ. 1 లక్ష విలువైన మినరల్ వాటర్ ప్లాంట్, ఫ్రిడ్జ్ ఏర్పాటు చేశామన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో రూ. 30.25 లక్షల విలువైన అద్భుతమైన నూతన తరగతి గదులను నిర్మించామన్నారు. ఈ సారి పాఠశాలలో కంప్యూటర్ విద్యను ప్రారంభించామని, పిల్లలు స్వయంగా నేర్చుకునే విధంగా పాఠశాలలో తగిన ఏర్పాటు చేశామన్నారు. రూ.1.5 లక్షల విలువతో ప్రీ ప్రైమరీ స్టడీ మెటీరియల్ ఏర్పాటు చేశామన్నారు. రెగ్యులర్ సిలబస్ తో పాటు ప్రాథమిక స్థాయి నుంచి పిల్లలకు నవోదయ, సైనిక్, గురుకుల, ఆదర్శ పాఠశాలల ప్రవేశ పరీక్షలకు ప్రిపేర్ చేస్తున్నామన్నారు. 2025-26 సంవత్సరంలో గురుకుల, మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో 13 మంది బాలబాలికలు అత్యంత ప్రతిభ కనబరిచి విజయం సాధించారన్నారు. ఇద్దరమ్మాయిలు రాష్ట్రస్థాయి నీతి పద్యాల పోటీల్లో గెలుపొందారున్నారు. ప్రతి రోజు రెండు గంటలు అదనంగా పనిచేస్తూ పిల్లలను అద్భుతంగా తయారు చేస్తున్నామని ఈర్ల సమ్మయ్య తెలిపారు. ఊషన్నపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు రెండుసార్లు చాంపియన్ స్కూల్ (బెస్ట్ స్కూల్) అవార్డును జిల్లా కలెక్టర్ చేతులమీదుగా అందుకున్నామన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య, వార్డు సభ్యులు ఆవుల సునీత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు అమృత సురేష్ కుమార్, మంద శ్రీవాణి, గోపిశెట్టి సుప్రియ, బండారి సరిత, పిల్లలు, తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.


30 Years OF EXCELLENCE
Siddartha
GROUP OF SCHOOLS
INSPIRE. EMPOWER. ACHIEVE
IVY
CBSE
HIGH SCHOOL
Proud Moment!
TREMENDOUS RESULTS IN
POLYCET-2026
A LEGACY OF LEADERSHIP & EXCELLENCE
KARIMNAGAR DISTRICT
1st
RANK
A Legacy of Leadership!
Best from Karimnagar,
Pride of Siddartha Group of Schools
R. SRI ANSHITH
HT.No: 3111144
MARKS
119/120
STATE RANK
21st
KARIMNAGAR DISTRICT
1st RANK
Guidance.
Motivation.
Success.
Under the leadership of
Dasari Sripal Reddy
Chairman, Siddartha Group of schools
Heartfelt Congratulations!
Your Hard Work,
Dedication and Determination
have made us all
extremely proud.
Keep Shining!
DREAM BIG.
WORK HARD.
ACHIEVE THE BEST.

## రాష్ట్ర గవర్నర్‌ను కలిసిన ఎంపీ ఈటల రాజేందర్



**జనసైన్యం సిటి**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్....గారిని మర్యాదపూర్వకంగా కలిసిన మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్.

## మానేరులో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**
కరీంనగర్‌లోని మానేరు విద్యాసంస్థలలో మంగళవారం తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మానేరు విద్యాసంస్థల అధినేత కడారి అనంతరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. వారి త్యాగాలు, ఉద్యమకారుల పోరాటాలు, ప్రజల ఆకాంక్షల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. ఎన్నో త్యాగాలు, ఆకాంక్షలు, ఆత్మగౌరవ పోరాటాల ఫలితంగా ఆవిర్భవించిన తెలంగాణ రాష్ట్రం నేడు 12 సంవత్సరాల విజయవంతమైన ప్రస్థానాన్ని పూర్తి చేసుకుందన్నారు. ఈ కార్యక్రమంలో మానేరు విద్యాసంస్థల డైరెక్టర్ కడారి సునీతా రెడ్డి తో పాటు ప్రిన్సిపల్‌లు, వైస్ ప్రిన్సిపల్‌లు, ఇంచార్జిలు, కో ఆర్డినేటర్‌లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు లో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు.




తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగినవి. మంగళవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో పోలీసు వందనం స్వీకరించిన ఇన్చార్జి జిల్లా జడ్జి నామ సంతోష్ కుమార్ జాతీయ జెండా ను ఆవిష్కరించారు. పలువురు న్యాయవాదులు తెలంగాణ అమర వీరులకు జోహార్ జోహార్, జై తెలంగాణ జై జై తెలంగాణ అంటూ నినాదాలు చేశారు. అనంతరం బార్ అసోసియేషన్ సమావేశ మందిరంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లు గడ్డం లక్ష్మణ్, సి హెచ్ కిరణ్ కుమార్ ఆధ్వర్యం లో ఇంచార్జి జిల్లా జడ్జి చేత కేక్ కట్ చేసి అందరికి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి నీరజా, మెజిస్ట్రేట్ లు, జిల్లా ఫోరం చైర్మన్, సభ్యులు, బార్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు, కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రన్నింగ్ కాలమ్

తెలంగాణలో ఎందుకు
మళ్ళీ పెడుతున్నట్టు కాలు
తపస్సు చేసినా వీచవు
పవర్ స్టార్ పవనాలు

రాష్ట్ర విభజన టైములో
అన్నం ముట్టని మీరు
ఏం ముఖం పెట్టుకుని
ఇక్కడ సభలు పెడతారు



-పెనుగొండ బసవేశ్వర్..

# బీజేపీ పాలనలో నేరస్థులు - భారత్ లో వాషింగ్ మెషిన్ సంస్కృతి




డాక్టర్.కోలాహలం రామ్ కిశోర్.

2014 తర్వాత భారతదేశంలో కేవలం ప్రభుత్వం మాత్రమే చిట్‌ఫండ్ కేసులో ఆయన పేరు వినిపించింది. బీజేపీలో చేరిన తర్వాత ఆ కేసు రాజకీయంగా కనిపించకుండా పోయిందని ప్రతిపక్షాలు విమర్శించాయి. పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి, ముకుల్ రాయ్, తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిన తర్వాత వారి మీద ఉన్న విచారణలు చల్లబడటం "రాజకీయ పునర్జన్మ"లా మారింది. కర్ణాటకలో గాలి జనార్దన్ రెడ్డి పేరు అక్రమ గనుల దోపిడీకి చిహ్నంగా మారింది. సుప్రీంకోర్టు నియమించిన కమిటీలు వేల కోట్ల నష్టం జరిగిందని పేర్కొన్నాయి. అయినప్పటికీ, ఆయన రాజకీయ ప్రభావం తగ్గలేదు. ఇదే రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి యడియూరప్పపై భూకుంభకోణాలు, అవినీతి ఆరోపణలు వచ్చినా రాజకీయ పరిరక్షణ వల్ల ఆయన మళ్లీ ముఖ్యమంత్రి కుర్చీ అధిరోహించగలిగారు.

ఇక ఆర్థిక నేరాల విషయానికి వస్తే దేశ ప్రజల డబ్బు దోచుకొని విదేశాలకు పారిపోయిన నీరవ్ మోదీ, మెహుల్ చోక్సీ, విజయ్ మాల్యా వంటి వ్యక్తులు భారత బ్యాంకింగ్ వ్యవస్థను విమర్శలకు దారి తీసింది. ఆసారాం బాపూ కేసులో కూడా అనుచర వర్గం రాజకీయ ప్రభావం చూపిందన్న ఆరోపణలు వచ్చాయి. నిత్యానంద దేశం విడిచి పారిపోయినా అతని సామ్రాజ్యం కొనసాగడం విచిత్రంగా మారింది. "బాబా రాజకీయాలు" ఇప్పుడు ఓటు బ్యాంకు రాజకీయాలుగా మారిపోయాయి.

గుజరాత్ అల్లర్లకు సంబంధించిన బిల్కిస్ బానో కేసు భారత దేశ చరిత్రలో అత్యంత బాధాకర ఘట్టాల్లో ఒకటి. సామూహిక అత్యాచారం, చిన్నారుల హత్యల వంటి ఘోర నేరాల్లో శిక్షపడిన దోషులను ముందస్తుగా విడుదల చేసి, వారిని పూలమాలలతో స్వాగతించడం దేశ నైతిక విలువలకు అవమానంగా నిలిచింది. తర్వాత సుప్రీంకోర్టు ఆ విడుదలను రద్దు చేసినప్పటికీ, అప్పటికే ప్రపంచవ్యాప్తంగా భారత ప్రతిష్ఠ దెబ్బతింది.

ఇంకోవైపు ప్రభుత్వాన్ని విమర్శించిన జర్నలిస్టులు, యూట్యూబర్లు, విద్యార్థులు, కార్యకర్తలపై దేశద్రోహం,




మారలేదు. "నేరం" అనే పదానికి రాజకీయ అర్థం కూడా పూర్తిగా మారిపోయిందన్న విమర్శ ఇప్పుడు దేశవ్యాప్తంగా వినిపిస్తోంది. ఒకప్పుడు అవినీతి పరులు, ఆర్థిక నేరస్థులు, మైనింగ్ మాఫియా, చిట్‌ఫండ్ కుంభకోణాల సూత్రధారులు, హత్య-అత్యాచార ఆరోపణలు ఎదుర్కొంటున్న పలువురు రాజకీయ నాయకులు... భారతీయ జనతా పార్టీలో చేరిన వెంటనే వాషింగ్ మెషీన్ లో "శుద్ధి" చెంది పవిత్రులుగా మారిపోతున్నారన్న ఆరోపణలు భారత ప్రజాస్వామ్య చరిత్రలో ఎన్నడూ లేనంత తీవ్రంగా చర్చకు వచ్చాయి. ప్రతిపక్షంలో ఉన్నంతకాలం ఈడీ, సీబీఐ, ఇన్‌కమ్ ట్యాక్స్, ఎన్ఐఏ, యూఏపీఏ కేసులతో వెంటాడి, అధికార పక్షానికి లంచాలు ,చందాల రూపంలో, ఎన్నికల బాండ్ల పేరుతో దాసోహం అన్న వెంటనే కేసులు చల్లబడటం లేదా పూర్తిగా కనుమరుగవడం ప్రజల ముందే జరుగుతున్న రాజకీయ నాటకంగా మారిపోయింది. ఈ విషయంలో భారత్ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు కూడా సుమోటోగా కేసులు నమోదు చేసి విచారణ చేసే అధికారం ఉండికుండా చేష్టలుడిగి చోద్యం చూస్తుంది. పరోక్షంగా ఎవరికి సహకరిస్తున్నట్లు? ప్రజలు మౌనంగా ఉన్నా...ప్రధాన మీడియాలో చర్చ జరగకున్నా...అన్ని విషయాలను సమగ్రంగా అర్థం చేసుకుంటున్నారు.

దేశంలో ఇప్పుడు ఒక కొత్త రాజకీయ సామెత పుట్టింది - "బీజేపీ వాషింగ్ మెషిన్". అంటే అవినీతి ఆరోపణలతో ఉన్న నేతలు బీజేపీలో చేరగానే అతనిపై ఉన్న మచ్చలు మాసిపోతాయి. ఈ విమర్శను ప్రతిపక్షాలే కాదు, పలువురు మాజీ న్యాయమూర్తులు, జర్నలిస్టులు, అంతర్జాతీయ మీడియా సంస్థలు కూడా ప్రస్తావించాయి. అమెరికా పత్రిక "వాషింగ్టన్ పోస్ట్", బ్రిటన్‌కు చెందిన "బీబీసీ", "ది గార్డియన్", "అల్ జజీరా", "ది ఎకనమిస్ట్" వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు భారత దర్యాప్తు సంస్థల రాజకీయ వినియోగంపై పలు కథనాలు ప్రచురించాయి. "ప్రజాస్వామ్యంలో విచారణ సంస్థలు అధికార పార్టీకి రాజకీయ ఆయుధాలుగా మారుతున్నాయా?" అన్న ప్రశ్న ప్రపంచస్థాయిలో చర్చకు వచ్చింది.

మహారాష్ట్రలో అజిత్ పవార్‌పై వేల కోట్ల రూపాయల కోఆపరేటివ్ బ్యాంక్ కుంభకోణం కేసులు నమోదయ్యాయి. ఈడీ దాడులు, విచారణలు, మీడియా లీకులు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. కానీ రాజకీయ సమీకరణాలు మారి ఆయన బీజేపీతో చేతులు కలిపిన తర్వాత కేసుల వేడి ఒక్కసారిగా తగ్గిపోయిందన్న విమర్శలు వచ్చాయి. ఇదే రాష్ట్రంలో నారాయణ్ రాణే, భావనా గవ్లీ వంటి నేతలపై కూడా దర్యాప్తు సంస్థల చర్యలు రాజకీయ ఒత్తిడికి అనుగుణంగా మారుతున్నాయన్న ఆరోపణలు వచ్చాయి.

అస్సాంలో హిమంత బిశ్వ శర్మ కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు శారదా కుదేలు చేశారు. లక్షల కోట్ల రూపాయల నిరర్థక ఆస్తుల భారాన్ని సాధారణ ప్రజలపై మోపి, కార్పొరేట్ నేరస్థులు విదేశీ విలాస జీవితాలు గడపడం దేశ ఆర్థిక వ్యవస్థకు అవమానకర ఘట్టంగా మారింది. "దేశభక్తి" పేరుతో రాజకీయ ప్రచారం చేసిన పాలకులు ఈ స్థాయి ఆర్థిక నేరాలను ఎందుకు అడ్డుకోలేకపోయారన్న ప్రశ్నకు ఇంకా సమాధానం లేదు. అదానీ గ్రూప్‌పై అమెరికాకు చెందిన హిండెన్‌బర్గ్ రీసెర్చ్ సంస్థ చేసిన ఆరోపణలు ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టించాయి. షేర్ మార్కెట్ మోసాలు, షెల్ కంపెనీలు, విదేశీ అక్రమ పెట్టుబడులపై వచ్చిన ప్రశ్నలకు కేంద్ర ప్రభుత్వం నేరుగా సమాధానం చెప్పకుండా పార్లమెంటులో చర్చనే తప్పించుకుందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. భారత ప్రభుత్వానికి, కార్పొరేట్ దిగ్గజాలకు మధ్య ఉన్న సాన్నిహిత్యం ప్రజాస్వామ్యాన్ని "కార్పొరేట్ రాజ్యం"గా మారుస్తోందని విమర్శలు వచ్చాయి.

దర్యాప్తు సంస్థల ఎంపిక చేసిన దాడుల జాబితా కూడా చిన్నది కాదు. ఢిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్, జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్, తమిళనాడు మంత్రి సెంథిల్ బాలాజీ, శివసేన నేత సంజయ్ రౌత్ -- వీరిపై ఈడీ, సీబీఐ దాడులు పెద్ద ఎత్తున జరిగాయి. మీడియా ముందే వారిని "అవినీతి చిహ్నాలు"గా చూపించిన తర్వాత, కోర్టుల్లో విచారణలు సాగినపుడు సాక్ష్యాల బలహీనత బయటపడిన సందర్భాలు అనేకం. సుప్రీంకోర్టు కొన్ని సందర్భాల్లో ఈడీ అధికార దుర్వినియోగంపై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. అయినప్పటికీ, విచారణ సంస్థల రాజకీయ వినియోగంపై కేంద్ర ప్రభుత్వం ఎప్పుడూ ఆత్మపరిశీలన చేయలేదు.ఆ దర్యాప్తు సంస్థలు కూడా తమ లోపాలను సరిదిద్దుకోలేదు.

ఇంకా భయంకరమైన విషయం ఏమిటంటే - ఉగ్రవాదం, కుట్ర కేసుల పేరుతో అమాయకులను జైళ్లలో కుళ్లబెట్టడం. కేవలం మతం ఆధారంగా ముస్లిం యువకులపై పేలుళ్ల కేసులు మోపి 10--15 సంవత్సరాల తర్వాత "సాక్ష్యాలు లేవు" అంటూ కోర్టులు విడుదల చేసిన ఉదాహరణలు భారత న్యాయవ్యవస్థ చరిత్రలో మచ్చలుగా మిగిలాయి. వారి జీవితాలు, కుటుంబాలు, భవిష్యత్తు నాశనం అయిన తర్వాత "నిర్దోషి" అన్న తీర్పు ఎలాంటి న్యాయం చేస్తుంది? భీమా కోరేగావ్ కేసులో రచయితలు, మేధావులు, కార్యకర్తలు విచారణ పూర్తికాకుండానే సంవత్సరాల తరబడి జైళ్లలో ఉండాల్సి వచ్చింది. 84 ఏళ్ల స్టాన్ స్వామి జైలులోనే మరణించడం ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల సంస్థలను కుదిపేసింది. బీజేపీకి దగ్గరగా ఉన్న బాబాలు, మత గురువుల వ్యవహారాలు కూడా దేశంలో చట్టవ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీశాయి. గుర్మీత్ రామ్ రహీమ్ సింగ్‌పై అత్యాచారం, హత్య కేసుల్లో శిక్ష పడినా ఎన్నికల సమయంలో వరుస పరోళ్లు రావడం తీవ్ర యూఏపీఏ వంటి కఠిన చట్టాలు ప్రయోగించబడ్డాయి. కానీ ద్వేష ప్రసంగాలు చేసిన పలువురు పాలకపక్ష నేతలపై చర్యలు తీసుకోవడంలో విచిత్రమైన మౌనం కనిపించింది. "చట్టం అందరికీ సమానమా? లేక అధికారానికి దగ్గరగా ఉన్నవారికి ప్రత్యేక రక్షణ ఉందా?" అన్న ప్రశ్న దేశ ప్రజల మనస్సుల్లో బలంగా నిలిచిపోయింది.

ఈ పరిస్థితి కేవలం ఒక (బీజేపీ) పార్టీకి మాత్రమే సంబంధించినదే కాదు. భారత ప్రజాస్వామ్య భవిష్యత్తుకు సంబంధించినది. విచారణ సంస్థలు ప్రభుత్వానికి సేవకులుగా మారితే రాజ్యాంగం బలహీనపడుతుంది. న్యాయం ఆలస్యం కావడం మాత్రమే కాదు, న్యాయం రాజకీయ బందీగా మారుతుంది. ఒకప్పుడు "దేశద్రోహి", "అవినీతిపరుడు" అని పిలిచిన వ్యక్తి బీజేపీలో చేరగానే "దేశభక్తుడు" అవుతుంటే ప్రజలు చట్టాన్ని ఎలా నమ్మాలి? ఇదే ప్రశ్న ఇప్పుడు దేశాన్ని వెంటాడుతోంది.

ప్రజాస్వామ్యం అనేది కేవలం ఎన్నికలతో మాత్రమే బతకదు. రాజ్యాంగ వ్యవస్థల, సంస్థల స్వేచ్ఛా, స్వతంత్రాలతో బతుకుతుంది. కానీ దర్యాప్తు సంస్థలు అధికార పార్టీకి అనుకూలంగా రాజకీయాలకు కత్తులుగా మారితే ప్రజాస్వామ్యం బయటకు జీవించి ఉన్నట్టు కనిపించినా, లోపల నెమ్మదిగా కుళ్లిపోతుంది. నేడు భారతదేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద ప్రమాదం ఇదే.

చివరకు మన దేశంలో పరిస్థితులు చూస్తుంటే, ఆందోళనకరంగా ఉంది. దేశం స్వాతంత్ర్యం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీని, జవహర్లాల్ నెహ్రూ లాంటి దిగ్గజ నేతలను సైతం అడుగడుగునా బీజేపీ శ్రేణులు అవమానిస్తున్నాయి. వాళ్ళను దారుణంగా హత్యలు చేసిన వారిని సన్మానించి పూజిస్తున్నారు. అత్యాచారానికి గురైన మహిళలకు అండగా ఉండకుండా...ఆత్యాచారం చేసిన నేరస్థులను బీజేపీ వాళ్ళు హారతులు పట్టి స్వాగత సత్కారాలు చేస్తున్నారు. రేపులు చేసిన రాజకీయ నాయకులు, బాబాలను జేళ్ళలో పెట్టకుండా న్యాయస్థానాలు పెరోల్ ఇస్తే వారు దేశ భక్తులవలే బయట ఊరేగుతున్నారు. ఇవి అన్నీ చూస్తూ ఉంటే ... అంతర్జాతీయ సమాజం ముందు మనం దేశం నాగరిక సమాజమేనా అని ఈ దేశ పౌరులు సిగ్గుతో తల దించుకోవాల్సి వస్తుంది. ఈ ప్రశ్నలు దేశ , విదేశాల్లో జర్నలిస్టులు ప్రశ్నిస్తారు అనే భయంతోనే మోదీ మీడియాకు ఇంటర్వ్యూలు ఇవ్వకుండా, పార్లమెంటులో విపక్షాల నేతల ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా తప్పించుకొని తిరుగుతుంటారు అనే ముద్ర పడిపోయింది. ఇది నేటి భారత దేశ చరిత్రలో నెలకొన్న చీకటి పరిస్థితి. అంతర్జాతీయంగా మోదీ హయాంలో మన దేశం పరువు, ప్రతిష్టలకు కళంకం చేకూరిందా? వెలిగిపోతుంది ఆ !?.

## వేములకుర్తి ప్రజల అదరణ మరిచిపోలేను



**జనసైన్యం సిటి**

విధినిర్వహణలో వేములకుర్తి ప్రజలు చుపిన అదరణ మరిచిపోలేనని బదిలీ పైన వెలుతున్న పంచాయతీ కార్యదర్శి గుదురు శ్రీకాంత్ అన్నారు. మంగళవారం ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యలయం లో వేములకుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శి గా ఈ 7 సంవత్సరాల ఉద్యోగ ప్రయాణం అనతరం సాదరణ బదిలీ లో మెగిలిపెట్ కు వెలటం సందర్భంగా పాలకవర్గం, గ్రామ నాయకులు, పలువురు శ్రీకాంత్ ను శాలువలతో, పులమాలలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ వేములకుర్తి లో తొలిసారి ఉద్యోగ బాధ్యతలు స్వీకరించి వృత్తి పరంగా చాలా అనుభవం గడించానని,నా ఈ ప్రయాణానికి సహకరించిన పాత,కొత్త పాలక వర్గానికి ,నా తోటి ఉద్యోగులకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఇక్కడి నుండి వెళ్ళడం చాలా బాధ గా ఉన్న ఉద్యోగ పరంగా బదిలీ అనేది సహజం నేను మీ అందరిని ,వేములకుర్తి ప్రజలను చాలా మిస్ అవుతానని, నేను గ్రామపంచాయితీ కార్యదర్శి గా 7 సంవత్సరాల కాలంలో నన్ను అక్కున చేర్చుకుని నన్ను ఆదరించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా నా ప్రయాణాన్ని ఇంతవరకు కొనసాగించేలా సహకరించిన మీ అందరికీకృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, సహకారసంఘ చైర్మన్ అంకతి రాజన్న,ఉపసర్పంచ్ బర్మ మల్లయ్య, నాయకులు పెంట లింబద్రి,నాంపల్లి వెంకటాద్రి,వార్డుల సభ్యులు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎంజేపీ గురుకులంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు



**జనసైన్యం సిటి**

తెలంగాణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవం పురస్కరించుకొని, మంగళవారం పఠాన్ చేరువు మండలం చిన్న కంచర్ల గ్రామంలో గల బీసీ గురుకుల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో అల్లాదుర్గ్, ఐనోల్ గురుకుల ప్రిన్సిపాల్ బొల్లా ప్రవంతి, ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ కేవలం ఒక భౌగోళిక ప్రాంతం కాదు, అది కోట్ల మంది ప్రజల ఆత్మ గౌరవానికి ప్రతీక, అమరుల త్యాగాల వల్ల నిర్మితమైన తెలంగాణ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అస్తమించిన అభ్యుదయవాది



**జనసైన్యం సిటి**

పేదల అభ్యున్నతి కోసం నిరంతరం తపించి, సామాజిక చైతన్యం కోసం ఆరాటపడిన చంద్రమౌళి మరణం సమాజానికి తీరని లోటు అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు.చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామానికి చెందిన బోయిని చంద్రమౌళి మంగళవారం నాడు హనుమకొండలో గుండెపోటుతో మరణించాడు. భౌతికకాయాన్ని స్వగ్రామం నవాబుపేటకు తీసుకురాగా రాష్ట్రం నలుమూలల నుంచి వివిధ ప్రజా సంఘాల నాయకులు సందర్శించి నివాళు లర్పించారు. చంద్రమౌళి ఆలోచన విధానాన్ని, ఆశయాలను పలువురు వివరించారు. గ్రామాలలో నెలకొని ఉన్న అంటరానితనం పట్ల చిన్ననాటి నుండి ప్రజలను చైతన్య పరచాడని అన్నారు. విద్యవల్లనే సామాజంలో అసమానతలు తొలగిపోతాయని, అందరూ చదువుకోవాలని అవగాహన కల్పించాలడని తెలిపారు. ఆయన ఆశయాలను అందరం కొనసాగించాలని అన్నారు.భౌతికశాన్ని సందర్శించిన వారిలో భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షులు జీడి సారన్న, రాజేంద్రప్రసాద్, ముక్కెర సంపత్, మట్టిల వెంకన్న, విలాసాగరం గోవర్ధన్, బోయిని ఆది మల్లయ్య, బాబు వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అభ్యుదయవాదులు, ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

**అతను కళ్ళు సజీవం:**

తాను మరణించినా తన కళ్ళు మరో ఇద్దరికి చూపుని ఇవ్వాలనే గొప్ప లక్ష్యంతో చంద్రమౌళి మరణానంతరం నేత్రదానం చెయ్యడానికి గతంలో అంగీకరించాడు. అందువల్ల ఎంజీఎం ఆస్పత్రిలో తీసుకున్నారు.

# రైతులకు డీలర్లు సరైన సూచనలు ఇవ్వాలి




**జనసైన్యం సిటి**

విత్తనాలు, ఎరువుల కోసం వచ్చిన రైతుకు ఇన్ పుట్ డీలర్లు సరైన సలహాలు, సూచనలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఇన్ పుట్ డీలర్లకు వ్యవసాయ విస్తరణ సేవల డిప్లమా కోర్సు (DAESI) ముగింపు కార్యక్రమం జిల్లా కేంద్రంలోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో జరిగింది.

40 మంది డీలర్లకు 48 వారాల పాటు ఈ శిక్షణ ఇచ్చారు. క్షేత్రస్థాయిలో డీలర్లను వివిధ పరిశోధన కేంద్రాలకు, వ్యవసాయ క్షేత్రాలకు తీసుకెళ్లారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై శిక్షణ ఇచ్చారు.

ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ఎక్కువగా డీలర్లని నమ్ముతారని, అందువల్ల రైతుల ద్వారా డీలర్లకు సరైన సూచనలు, సలహాలు ఇచ్చేందుకుగాను ఈ శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని తెలిపారు. ప్రభుత్వపరమైన అవసరాలు, సూచనలు రైతుల వరకు చేరేందుకు డీలర్లు వారధిలా నిలవాలని అన్నారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, పురుగుమందులు విక్రయించాలని, వాతావరణ అంచనాలను పరిస్థితులను వివరించాలని తెలిపారు. రైతు వేదికల్లో జరిగే సమావేశాలకు హాజరై ఎరువుల గురించిన అవగాహన కల్పించాలని తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతు ఎంత ముఖ్యమో డీలర్లు అంతే ప్రధానమని అన్నారు. డీలర్లను రైతులు నమ్ముతారని, వారి సలహాలను రైతులు తప్పనిసరిగా పాటిస్తారని తెలిపారు.

విడిగా విత్తనాల విక్రయం, గడువు తేదీ ముగిసిన ఎరువులు, విత్తనాలు, నకిలీ పురుగు మందులు విక్రయించరాదని అన్నారు. రైతుకు లాభం చేకూర్చే సూచనలు ఇస్తూ నాణ్యమైన విత్తనాలు విక్రయించాలన్నారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని తెలిపారు. శిక్షణలో ఉత్తీర్ణత సాధించిన 36 మందికి సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, ఆత్మ పిడి చత్రు నాయక్, కెవికె సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ వెంకటేశ్వరరావు, పరిశోధన సంస్థ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ రాంప్రసాద్, టి ఆర్ వి కే కోఆర్డినేటర్ హరికృష్ణ, దేశీ ప్రోగ్రాం ఫెసిలిటేటర్ మమత, రైతు శిక్షణ కేంద్రం ఏ డి ఏ ఉషారాణి, ఏ ఈ ఓ ప్రణీత, కెవికె శాస్త్రవేత్తలు విజయ్, మహేష్ పాల్గొన్నారు.

## కేత్ బచావో అభియాన్ - నేల ఆరోగ్య పరిరక్షణ కాంపెయిన్ ప్రారంభం




కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట, వ్యవసాయ శాఖ, కరీంనగర్, వ్యవసాయ సాంకేతిక పరిజ్ఞాన యాజమాన్య సంస్థ (ఆత్మ) ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్ పోస్టర్ ని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు.

కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుండి 30 వరకు వ్యవసాయ శాఖ అధికారులు నేల ఆరోగ్య పరిరక్షణ కాంపెయిన్ ను నిర్వహించనున్నారు. కేడీసీసీ బ్యాంక్ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న సమస్యలకు అనుగుణంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు.

# సిరికొండలో "ఇందిరమ్మ" గృహ ప్రవేశాలు

**జనసైన్యం సిటి**

ఇల్లంతకుంట మండలం సిరికొండ గ్రామంలో 8మంది లబ్ధిదారులు నిర్మాణాలు పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు జరుపుకున్నారు. పయ్యావుల లక్ష్మి, పయ్యావుల లచ్చవ్వ, తిప్పరవేణి లత, తిప్పరవేణి బాలక్ష్మి, కోల మహేశ్వరి, నీలం మౌనిక, ఉమ్మరవేణి లచ్చవ్వ, గొల్లపల్లి నరేష్ లు జరుపుకున్న గృహప్రవేశ కార్యక్రమాలకు మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి మాట్లాడుతూ పేద కుటుంబాలు సొంత ఇంటి కలను సాకారం చేసుకోవడం,వారి కళ్లల్లో సంతోషాన్ని చూడటం ఆనందంగా ఉందన్నారు. ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ గృహ నిర్మాణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులు తమకు అందిన ఇళ్లను సక్రమంగా వినియోగించు కోవాలని సూచించారు. గ్రామ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి,గుడిసె అయిలయ్య, కోలపురి అంతగిరి ,స్థానిక సర్పంచ్ గొడుగు విఠల్, సిరికొండ గ్రామశాఖ అధ్యక్షుడు బి.బాలమల్లు, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, బొల్లవేణి రమేశ్, కె.నవీన్ రెడ్డి, చంద్రారెడ్డి, నేరెళ్ల విజయ్ గౌడ్, సంజీవ్, తీగల పుష్పలత తదితరులు పాల్గొన్నారు.



**72 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

ఇల్లంతకుంట మండలానికి చెందిన 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో అండగా నిలుస్తోందన్నారు. వైద్య చికిత్సలు, అత్యవసర అవసరాల కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ సహాయం బాధిత కుటుంబాలకు ఊరటనిస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద దరఖాస్తు చేసుకున్న వారికి నిర్ణీత గడువులోగానే ఆర్థిక సహాయాలు మంజూరవుతున్నాయని డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. ఇప్పటి వరకు 24 విడుతల్లో సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశామని, తాజాగా 25వ విడుతలో 72 మంది లబ్ధిదారులకు 19,18,500 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపేణా అందజేస్తున్నామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రామకృష్ణ, ఎంపీడీవో శశికళ, తహసీల్దార్ సురేష్, ఇల్లంతకుంట మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి,మాజీ ఎంపీపీలు ఊట్కూరి వెంకటరమణారెడ్డి,గుడిసె అయిలయ్య, ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజు, పార్టీ నాయకులు పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లందుల ప్రసాద్, కోలపురి అంతగిరి, తీగల పుష్పలత, బొల్లవేణి రమేశ్,కె.నవీన్ రెడ్డి,చంద్రారెడ్డి, నేరెళ్ల విజయ్ గౌడ్, సంజీవ్, గొడుగు విఠల్,బి.బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**
సిద్ధార్థ పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో జెండా ఎగరేసి వందనం చేస్తున్న శ్రీపాల్ రెడ్డి సిద్ధార్థ విద్యా సంస్థల కరస్పాండెంట్.

## గ్రామాల్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా, యామాపూర్, ఫకిర్ కోండాపుర్ ,వేములకుర్తి,బర్తి పూర్, మూలరాంపూర్ ,ఎర్దండి,కోమటి కొండాపూర్, కేశాపూర్,కోజన్ కొత్తూరు, ఇబ్రహీంపట్నం, డబ్బా అమ్మకపేట్,వర్షకోండ,ఎర్రపుర్ గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర అవిర్బవదినోత్సవ వేడుకలు మంగళవారం జరిగాయి. ఈ సందర్భంగా తాసిల్ కార్యాలయంలో తాహసిల్దార్ వరప్రసాద్,మండలపరిషత్ లో ఎంపిడిఓ సిహెచ్ గణేష్,వ్యవసాయ కేంద్రం లో మండల వ్యవసాయ అధికారి అకు రాజ్ కుమార్,మండల వనరుల కార్యలయం లో బండారి మధు,విధ్యుత్ శాఖ కార్యలయం లో ఎఇ సతిష్, పోలిస్ స్టెషన్ లో ఎస్ ఐ నవిన్, ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ వనజ,యామపుర్, ఇబ్రహింపట్నం, తిమ్మపుర్ గ్రామాలలోని సహకార సంఘాలలో సహకార సంఘం చైర్మన్ లు అంకతి రాజన్న ,జిల్లా పవన్, ఎనుగు భుమన్న లు ,గ్రామ పంచాయతీ కార్యలయలలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు,సర్పంచ్ లు జాతీయ జెండాలను ఆవిష్కరించి జాతీయ గీతం ఆలకించారు. అనతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పలువురు రాష్ట్ర ప్రగతిని కొనియాడాజెంపలువురి ఉధ్యమ కారులకు సన్మణం జరిగింది.ఈకార్యక్రమంలో అయాగ్రామల నాయకులు ప్రజలు, వివిధశాఖల అదికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు



జమ్మికుంట జన సైన్యం
జమ్మికుంట పట్టణంలో తెలంగాణ ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎక్కటీ సంజీవరెడ్డి, యువజన విభాగం రాష్ట్ర కో కన్వీనర్ అన్నం ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యాకారుల పోరాట ఫలితంగా, అమవీరుల త్యాగ ఫలితమే నేటి తెలంగాణ అని అన్నారు. ఈ సందర్భంగా యావత్తు ప్రజానికానికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామసభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి




**జనసైన్యం సిటి**
గ్రామ సభల ద్వారా ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు అధికారులకు సూచించారు.
ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, డీజీపీ సి.వి. ఆనంద్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య తదితర ఉన్నతాధికారులతో కలిసి హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.
కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం చివరి దశకు చేరుకుందని, ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కార్యక్రమం ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు జిల్లాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు.
జూన్ 4, 6, 8, 10 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో గ్రామ, వార్డు సభలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రస్తుతం అమలులో ఉన్న పర్యావరణ కార్యక్రమాలకు అదనంగా ఈ సభలను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.
గ్రామ, వార్డు సభలలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఎస్.ఐ.ఆర్ కార్యక్రమంపై సమగ్ర వివరాలు తెలియజేయాలని సూచించారు. ఇరిగేషన్ శాఖకు సంబంధించిన కాలువల అభివృద్ధి, సాగునీటి పనుల పురోగతిని కూడా గ్రామ సభలలో చర్చించాలని తెలిపారు.
నాలుగు రోజుల వ్యవధిలో జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డుల్లో గ్రామ సభలు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించుకోవాలని అన్నారు.భారీ స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వం పై కొంత వ్యతిరేక ప్రచారం జరుగుతోందని, దీనిని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు.గ్రామ సభలలో పంటల మార్పిడి విధానం పై వ్యవసాయ శాఖ విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని, కలెక్టర్లు దీనిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.
రాబోయే ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ఎరువుల కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఎరువుల బుకింగ్




యాప్ పై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎరువుల నిల్వలు, డీలర్ల గోదాములపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని, నానో యూరియా వినియోగాన్ని ప్రోత్సహించాలని సూచించారు. నకిలీ విత్తనాల నియంత్రణకు కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.
ప్రతి జిల్లాకు విపత్తు నిర్వహణ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్లను ఆదేశించారుపంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ దివ్య మాట్లాడుతూ, రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో మురుగు కాల్వల శుభ్రత, తాగునీటి పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. మొక్కల పెంపకం కార్యక్రమాలు, నీటి సంరక్షణ చర్యలు, కమ్యూనిటీ సోక్‌పిట్ల నిర్మాణంపై గ్రామసభలలో ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రణాళికలను కూడా గ్రామసభల్లో వివరించాలని సూచించారు.వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాష్ట్రంలోని 21 జిల్లాల్లో లోటు వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని జిల్లాల వారీగా ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేశామని చెప్పారు. వరి సాగు విస్తీర్ణాన్ని తగ్గించి కందులు, జొన్నలు, ఉలవలు, మొక్కజొన్న, శనగలు, మినుములు, పెసర్లు, ఆయిల్‌పామ్, కూరగాయలు, పండ్ల తోటల సాగు వైపు రైతులను ప్రోత్సహించాలని సూచించారు.
డీజీపీ సి.వి. ఆనంద్ మాట్లాడుతూ, గ్రామసభలు, ఇతర ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణలో పోలీసు శాఖ అధికారులు అన్ని శాఖలతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మహిళల భద్రత, డ్రగ్స్ నియంత్రణ, రోడ్డు భద్రత అంశాలపై గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం ఈ ఏడాది వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉన్నప్పటికీ, కురిసే వర్షాలు భారీ స్థాయిలో ఉండవచ్చని, వరదలు తదితర విపత్తులను ఎదుర్కొనేందుకు జిల్లాలు ముందస్తు సన్నద్ధతతో ఉండాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయి ఇతర అధికారులు పాల్గొన్నారు.

4 నుండి గ్రామ, వార్డు సభలు

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 4 నుండి జిల్లాలోని అన్ని గ్రామాలు, మున్సిపల్ వార్డులు, కార్పొరేషన్ డివిజన్లలో సభల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు.
4, 6, 8, 10వ తేదీల్లో సభలను నిర్వహించి ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న పర్యావరణ కార్యక్రమాలకు అదనంగా ఈ సభలు ఉంటాయని తెలిపారు.
ముఖ్యంగా పంట మార్పిడి విధానం, పంట వ్యర్థాలను కాల్చడం వల్ల వచ్చే నష్టాలు, నానో యూరియా వినియోగం, మొక్కల పెంపకం, తాగునీటి పరిరక్షణ, వర్షం వర్షం నీటి సంరక్షణ చర్యలు తదితర అంశాలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో చేపట్టిన కార్యక్రమాలు, పురోగతి తెలియజేయాలన్నారు. వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో ఈ గ్రామ సభలను విజయవంతం చేయాలని సూచించారు.

## అమరవీరుల ఆశయాల సాధనే లక్ష్యం

జూన్ 2, తెలంగాణ ప్రజల దశాబ్దాల పోరాటం, వేలాది మంది అమరవీరుల త్యాగాల ఫలం. ఎందరో యువకులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వరాష్ట్రమే తెలంగాణ అని, . ఈ చారిత్రాత్మకమైన రోజున తెలంగాణ ప్రజలందరికీ తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు బిజెపి ఇల్లంతకుంట మండల అధ్యక్షులు భూమల్ల అనిల్ కుమార్ తెలిపారు. బిజెపి ఇల్లంతకుంట మండల శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున బస్టాండ్ ఆవరణ లో తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు భూమళ్ళ అనిల్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి మాట్లాడారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో భారతీయ జనతా పార్టీ పాత్ర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించబడిందన్నారు. 1997లోనే కాకినాడ తీర్మానంలో “ఒక ఓటు – రెండు రాష్ట్రాలు” అని ప్రకటించి, తెలంగాణ డిమాండ్‌కు జాతీయ స్థాయిలో పూర్తి రాజకీయ మద్దతునిచ్చిన ఏకైక పార్టీ బీజేపీ అని తెలిపారు. నాడు పార్లమెంట్‌లో సుష్మా స్వరాజ్ “చిన్నమ్మ”గా తెలంగాణ బిల్లు పాస్ కావడానికి పోషించిన పాత్రను ఈ గడ్డ ఎన్నటికీ మరవదన్నారు. . నాడు బీజేపీ అండగా నిలబడకపోతే, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ బిల్లును ఆమోదించేదే కాదన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది కొందరి కుటుంబ స్వార్థం కోసం కాదు, అమరవీరుల ఆశయాల కోసం. ‘నీళ్లు, నిధులు, నియామకాలు’ అనే నినాదంతో సాగిన ఉద్యమంలో యువత, విద్యార్థులు ప్రాణాలు అర్పించారు కానీ, గత12 ఏళ్లలో ఆ ఆశయాలు ఎంతవరకు నెరవేరాయో ఆలోచించుకోవాల్సిన అవసరం




ఉందన్నారు. నిరుద్యోగ నిరాశ, పేదరికం, అవినీతి వల్ల తెలంగాణ ఆత్మగౌరవం దెబ్బతిందన్నారు.
కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తెలంగాణ అభివృద్ధికి లక్షల కోట్ల రూపాయల నిధులను మంజూరు చేస్తోందన్నారు.జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, ఎయిమ్స్ లాంటి సంస్థలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తోందన్నారు. తెలంగాణను నిజమైన “బంగారు తెలంగాణ”గా మార్చడం, అమరవీరుల కుటుంబాలను ఆదుకోవడం, యువతకు ఉపాధి కల్పించడమే బీజేపీ ధ్యేయం అని తెలిపారు.అమరవీరుల ఆశయాలు నెరవేరాలన్నా, తెలంగాణలో నిజమైన ప్రజాస్వామ్య పాలన రావాలన్నా అది కేవలం బీజేపీతోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మేకల మల్లేశం, దేశెట్టి శ్రీనివాస్, రొండ్ల మధుసూదన్ రెడ్డి, నాగసముద్రాల సంతోష్ మండల ఉపాధ్యక్షులు కూనబోయిన బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి పినికాశి అనిల్, కరికె నవీన్ కుమార్, మండల కార్యదర్శి లొంకోజ్ చంద్రం, బొల్లం రామ్ సాగర్, మండల కోశాధికారి పిల్లి గోపాల్, మండల కార్యవర్గ సభ్యులు ఒరం భార్గవ్ రెడ్డి, పయ్యావుల బాలయ్య, నాయిని శ్రీనివాస్, నాయకులు చిమ్మనగొట్టు శ్రీనివాస్ కూనబోయిన కార్తీక్, మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొనడం జరిగింది.

# సైకిల్ రథం పర్యావరణ పథం



సైకిల్
రెండు శతాబ్దాలుగా
మానవాళికి సేవలు అందిస్తుంది
సరళమైన చౌకనైన నమ్మకమైన
పార్యవరణహిత రవాణా సాధనం
రెండు చక్రాల ప్రయాణం
ఆరోగ్యానికి అసలైన మార్గం
పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరల్లో
సైకిల్ వాడకంవల్ల ఇంధనం
డబ్బు ఆదా అవుతుంది
ఇంధనం అస్సలు అడగదు
కాలుష్యం ఏనాడు చేయదు
పర్యావరణానికి రక్షణ కవచం
మన సైకిల్ అందరి నేస్తం
తక్కువ ఖర్చుతో ఎక్కువ దూరం
2026 థీమ్ పచ్చని
భవిష్యత్తుకోసం సైకిల్
అన్న నినాదాన్ని స్ఫూర్తిగా
తీసుకుందాం
కాలుష్యం లేని పచ్చని
లోకాన్ని నిర్మిద్దాం
భవిష్యత్ తరాలను స్వచ్ఛమైన
గాలిని వాతావరణాన్ని అద్దిదాం
సున్నా ఉద్గారాలు న్న సైకిల్
భూమిని రక్షించే కవచంలా
నిలుస్తుంది
సైకిల్ గ్లోబల్ వార్మింగ్ కాలుష్య
నియంత్రణకు సాధనం
పెడేల్ తొక్కితే చాలు
కరిగిపోవును రోగాలు
ఆధునిక జీవన శైలి వల్ల
సంభవిస్తున్న రోగాల నుండి
మానవాళిని కాపాడి
ఆరోగ్యాన్ని ఇస్తుంది
పేద ధనిక చిన్న పెద్దల
సరళమైన వాహనం
సంతోషాల ప్రయాణం
నిత్యం సైకిల్ తొక్కడం వల్ల
గుండె జబ్బులు మధుమేహం
ఊబకాయం తగ్గుతాయి

నిత్యజీవితంలో సైకిల్ తొక్కడం
వల్ల గుండెకు ఆనందాన్నిఇస్తుంది
కండరాలకు శక్తినిఇస్తుంది
చిన్ననాటి జ్ఞాపకాల వాహనం
శారీరక శ్రమకు తోడుగా నిలిచే
స్నేహంగా నిలిచే.నేస్తం
సైకిల్ తొక్కుదాం సగర్వంగా
కారు వద్దు సైకిల్ ముద్దు
ఆడంబరాలు వద్దు
ఆరోగ్యమే ముద్దు
ఆరోగ్యమే మహా.భాగ్యం
సైకిల్ తొక్కడమే మన
కర్తవ్యంగా పయనమై
సాగుదాం
ఆరోగ్య భారత్ వైపు
సైకిల్ తొక్కడం మన
జీవన శైలిలో భాగం కావాలి
రాబోయే తరాలకు కాలుష్య రహిత పర్యావరణాన్ని అద్దిదాం
సైకిల్ తొక్కుదాం ఆరోగ్యాన్ని
పర్యావరణాన్ని కాపాడుదాం
సైకిల్ తొక్కుదాం
ఆరోగ్యభారత్ ను నిర్మిద్దాం



నేదునూరి కనకయ్య

# నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల అయ్యా జాగిరే.




**జనసైన్యం సిటి**

గాంధీ భవన్ మీడియా సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ..
ఆంధ్రా లో దిక్కు లేదు.. గతంలో ఒక్క సీటు రాలేదు డిపాజిట్ గల్లంతు అయింది .. ఇప్పుడు పొత్తులో బీజేపీ టీడీపీ జనసేన కలిసి పోటీ చేస్తే గెలిచారు..నాకు ఆంధ్రా లోనే దిక్కు లేదు పవన్ కళ్యాణ్ ఇక్కడ ముఖ్యమంత్రి అవుతారా అని ఆయనే చెప్పారు..విడిపోయి కలిసిందామని మా నినాదం..
12 సంవత్సరాల్లో ఎక్కడ విబేధాలు లేకుండా విడిపోయి కలిసి ఉన్నార్.వం మిస్టర్ పవన్ కళ్యాణ్..ఇది మా అయ్యా జాగిరే ... నాలుగు కోట్ల మంది తెలంగాణ ప్రజల అయ్యా జాగిరే.. నీ అయ్యా జాగిరి కాదు..ముందు తెలంగాణ ప్రజలకు పవన్ కళ్యాణ్ క్షమాపణలు చెప్పాలి..చనిపోయిన గద్దర్ గురించి మాట్లాడుతూ నేను కారు కొనిచ్చా అని చెప్తున్నాడు..తెలంగాణ లో ఉన్న దళిత వర్గాలు ఆలోచన చేయాలి.. ఆయన అహంకారం .మేము ఏ అహంకారానికి వ్యతిరేకంగా పోరాడము.. మా మీద ఏ దూరంకారం ఆదిపత్యం చెలాయించవద్దని కోరుకున్నాము అదే ఆధిపత్యం తో పవన్ కళ్యాణ్ మాట్లాడుతున్నారు..రాజకీయంగా ప్రజాస్వామ్యంలో భారతదేశం లో తెలంగాణ అంతర్భాగమే..అనేక సందర్భాల్లో తెలంగాణ వాళ్లు ఆంధ్ర కి వెళ్తారు ఆంధ్ర వాళ్ళు తెలంగాణకు వస్తారు..హైదరాబాద్ ను పాకిస్తాన్ ఆ ఇండియా ఆ అన్నట్టు మాట్లాడుతున్నారు.. పాస్ పోర్ట్ తీసుకోవాలా అని మీ మైండ్ సెట్ మార్చుకోండి..మీరు శాసన సభలో ఉన్నారు.. మీకు పార్లమెంట్ గురించి ఐడియా లేదు..పార్లమెంట్లో తెలంగాణ బిల్లు అయినప్పుడు నేను ప్రత్యక్ష సాక్షి.. మీకు తెలిసి మాట్లాడుతున్నారా..తలుపులు వేసి తెలంగాణ బిల్లు తెచ్చుకున్నారు అని మాటలు మాట్లాడుతూనే పవన్ కళ్యాణ్ తెలంగాణపై అక్కసు కక్కుతున్నారు.. తెలంగాణ మీద ప్రేమ ఉంది అంటున్నారు... తెలంగాణకు మద్దతుగా ఎప్పుడైనా మాట్లాడారా ..తెలంగాణ అమరవీరులు చనిపోతుంటే ఎప్పుడైనా సంఘీభావం తెలిపావా ..మీరు ధైర్యంగా ఉండండి పోరాడి తెలంగాణ తెచ్చుకోండి అని చెప్పావా ...అవహేళన చేశావు... తెలంగాణ ఏర్పడితే 11 రోజులు అన్నం తినలేదు అని చెప్పిన వాడివి ...తెలంగాణ ఏర్పాటును అవమానించిన వ్యక్తివి..మీరు మాట్లాడితే ఎట్లా.రాజకీయంగా వక్ర భాషా చెప్పే ప్రయత్నం చేస్తున్నారు..పవన్ కళ్యాణ్ పెయిడ్ ఆర్టిస్ట్..నా దగ్గర డబ్బులు ఉంటే నేను కూడా ఆయనకు పాత్ర కు ఎంగేజ్ చేసి మాట్లాడించే అవకాశం ఉండేది..ఆయనకు వచ్చే చిట్టీలు బిజెపి నుండి వస్తున్నాయా టిఆర్ఎస్ నుండి వస్తున్నాయా తెలుస్తలేదు.చంద్రబాబు నాయుడు ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమస్యలను సామరస్యపూర్వకంగా పరిష్కరించుకునే వాతావరణం కలుగజేస్తున్నాం..
మీరు కొండగట్టు వస్తె తెలంగాణ గెస్ట్ గా ప్రోటోకాల్ ఇచ్చాం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజు ప్రజలకు శుభాకాంక్షలు చెప్తూ ఇది ప్రజల ఆకాంక్ష నెరవేర్చుకున్న రోజు అని కోరు..నవనిర్మాణ సభ అని ఏం చేస్తావు.. నువ్వు ఇక్కడ వచ్చి పీకేది ఏంది.. అక్కడే ఏం పీకలేకపోతున్నావు..
బీజేపీ వాళ్ళు సరిగా స్క్రిప్ట్ రాసిస్తాలేరు ..బీజేపీ ,ఎతీం ఎవరో ఒకరు పవన్ కళ్యాణ్ ను ఆర్టిస్ట్ గా ఎంగేజ్మెంట్ చేసుకోండి ఉండవచ్చు. 2009,2014 ఎన్నికల అప్పుడు తిరిగిన జనం వస్తుండొచ్చు ప్రేక్షకులుగా నటుడిని గౌరవిస్తూ ఈలలు కొడుతుంటే అదంతా నా బలం అనుకుంటే ఏం చేస్తాం..
మీరు ఆంధ్రాలోనే గెలవలేకపోయారు ఇక్కడ ఏంది .పవన్ కళ్యాణ్ గారు తెలంగాణకు రావడానికి పోవడానికి ఎలాంటి అభ్యంతరాలు లేవు ..కానీ ఆవిర్భావ దినోత్సవం రోజు గెలికి నవ నిర్మాణ సభ పెడతా అంటే ఎవరు చూస్తూ ఊరుకోరు తెలంగాణ మా అయ్యా జాగిరే..నీ అయ్యా జాగీరు కాదు.. అనే మాట స్పష్టంగా చెప్పడానికి తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ ఆంధ్ర ప్రాంత ప్రజలకు ఎప్పుడు స్వాగతం పలుకుతుంది.. ఎప్పటికీ వ్యతిరేకం కాదు.. రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ విగ్రహాల ప్రస్తావన తెచ్చిన పవన్ కళ్యాణ్ ఎంత ధైర్యం.. అహంకారం..పవన్ కళ్యాణ్ తెలంగాణ లో తిరుగుతుంటే ఎవరు వద్దన్నారు..తక్షణమే గద్దర్ గారి ఆత్మకు క్షమాపణలు చెప్తున్నట్టు ఇయల్సిందే..ఆ అంశం మీద అన్ని వర్గాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి..తెలంగాణ లో ఆంధ్రావాల్లకి పని లేదని మేము అనడం లేదు..ఇది ఫెడరల్ సిస్టమ్.. ఇది హైదరాబాద్ అని భాషల వాళ్ళు ఉంటారు అనవసరంగా గెలకకు .పవన్ కళ్యాణ్ గుజరాత్ లో పార్టీ పెట్టుకో..

# మన్నెంపల్లిలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జనసైన్యం సిటి**

తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో దీ=హ పార్టీ సీనియర్ నాయకులు పొన్నం అనిల్ గౌడ్ ఆధ్వర్యంలో నేడు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యమ కాలంనాటి తీపు గుర్తులను గుర్తు చేస్తూ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ బీర్ఎస్ పార్టీ ని స్థాపించింది ఏకైక లక్ష్యం తెలంగాణ ఏర్పాటెననీ పేర్కొన్నారు ఉద్యమంలో గోసి గొంగడేసి పల్లె పల్లె నేకం చేసి రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో సభలు ఏర్పాటు చేసి ప్రజలని నాయకులను ఏకం చేసిన ఏకైక పార్టీ టిఆర్ఎస్ పార్టీ అని పేర్కొన్నారు ఎందరో ఉద్యమకారులు, అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని అన్నారు కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలకు అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉల్లెంగుల ఏకానందం, అలుగునూరు కార్పొరేటర్ కాల్వ మల్లేశం, పాక్స్ చైర్మన్ సింగిరెడ్డి స్వామిరెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఉపసర్పంచులు ఉద్యమకారులు మాజీ సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# సుడా కార్యాలయంలో ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సుడా కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సుడా వైస్ చైర్మన్ మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ గారు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# అమరుల ప్రాణత్యాగాల ఫలితంగానే తెలంగాణ ఆవిర్భవించింది



**జనసైన్యం సిటి**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇల్లంతకుంట మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహారెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించగా రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు గారు జాతీయ జెండాను ఆవిష్కరించి, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా సిద్ధం వేణు గారు మాట్లాడుతూ 14 ఏళ్ల పాటు బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పోరాటం,వందల మంది అమరుల ప్రాణ త్యాగాలు, ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని గుర్తు చేశారు. తెలంగాణ ఆవిర్భావం కేవలం పరిపాలనా విభజన మాత్రమే కాకుండా, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర అభివృద్ధి కొనసాగాలని ఆకాంక్షించారు.
గత పదేళ్ల కేసీఆర్ పాలనలో గ్రామీణాభివృద్ధి, రైతు సంక్షేమం, యువత ఉపాధి, మౌలిక వసతుల కల్పనలో తెలంగాణ దేశానికి ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు.
గౌరవనీయులు కేసీఆర్ గారి నాయకత్వంలో తెలంగాణ వ్యతిరేకుల కుట్రలను చేదిద్దాం...మన తెలంగాణను రక్షించుకుందాం అనే నినాదంతో నిరంతరం ఉద్యమిస్తామని..మనసా,వాచా, కర్మణా ప్రతిజ్ఞ చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు కట్ట వెంకట్ రెడ్డి, కేవీఎస్ రెడ్డి, ఉడుతల వెంకన్న, కంటం రాములు, బిల్లవేని పర్శరాం, బొల్లం వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షుడు ఎండి. సాదుల్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కూనవోయిన రఘు,కదురు శేఖర్, బీఆర్ఎస్ నాయకులు ఆకుల శ్రీనివాస్, బీమారి చంద్రయ్య, నాగుల సాయిప్రసాద్, గుంటి మధు, ర్యాగటి రమేష్, కొట్టే వెంకన్న, రాంభూపాల్ రెడ్డి, ఆనంద్,మాంకాల బాబు, దయ్యాల మహేష్, కళ్యాణం నర్సయ్య, ఎండి.సలీం, మామిడి తిరుపతి, ప్రేమ్, పందిళ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.